RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 324 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 13, ఏప్రిల్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## 6060 రెంజ్ రోవర్ కార్ నెంబర్...ఎవరిదో చెప్పాలి..?

### ఇడి అధికారులను కలిసిన ఎమ్మెల్యే రఘునందన్



హైదరాబాద్,ఏప్రిల్12(ప్రజా మంటలు): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో సుఖేష్ చంద్రశేఖర్ చాట్ పై ఈడీ అధికారులను బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు కలిశారు. సుఖేష్ చాట్ ఆధారంగా రఘు నందన్ ఈడీకి ఫిర్యాదు చేశారు. 6060 రెంజ్ రోవర్ కార్ నెంబర్ ఎవరిదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సుఖేష్ చంద్రశేఖర్ పై బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని రఘునందన్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యలయాన్నే మనీలాండరింగ్ సెంటర్ గా చేశారని ఆయన ఆరోపించారు. సుఖేష్ చంద్రశేఖర్ ను మళ్లీ ఆదుపులోకి తీసుకుని విచారించాలని రఘునందన్ డిమాండ్ చేశారు. మనీలాండరింగ్ కేసులో ఆరెస్ట్

మిగతా... 2లో







### భారాసా ఆత్మీయ సమ్మేళనంలో

# అపశ్రుతి

- ముగ్గురు వ్యక్తులు మృతి : సిఎం కెసిఆర్ దిగ్భ్రాంతి
- తక్షణ వైద్య సాయానికి ఆదేశించిన కెసిఆర్
- అసవరమైతే నిమ్స్‌కు తరలించాలన్న మంత్రి హరీష్
- పార్టీపరంగా అండగా ఉంటామన్న మంత్రి కెటిఆర్
- ప్రమాద మృతుల కుటుంబాలకు పదిలక్షల సాయం: మంత్రి పువ్వాడ

హైదరాబాద్,ఏప్రిల్12(ప్రజా మంటలు): ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులో జరిగిన ఘోర ప్రమాదం పట్ల బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి సమీపంలో ఊహించని రీతిలో సిలిండర్లు పేలి ఇద్దరు కార్యకర్తలు మరణించడం, పలువురికి తీవ్ర గాయాలవడం బాధాకర మన్నారు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కు, ప్రమాదం జరిగిన ప్రాంతంలో వున్న ఎంపీ నామా నాగేశ్వర్ రావులకు ఫోన్లు చేసి ప్రమాదం వివరాలు తెలుసుకున్నారు. మరణించిన కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు. తాము అండగా వుంటామని స్పష్టం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అగ్ని ప్రమాద ఘటనపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి

మిగతా... 2లో







# దేశాన్ని కాపాడుకోవాలి...

- చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతా
- మైనార్టీల సంక్షేమం కోసం 12వేల కోట్లు కేటాయించాం
- ఇఫ్తార్ విందులో సిఎం కెసిఆర్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్12 (ప్రజా మంటలు) : దేశం ప్రమాదంలో పడిందని, దీనిని కాపాడేందుకు చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతానని సిఎం కెసిఆర్ అన్నారు. గంగా తెహజీబ్ అయిన దేశం పరంపరను కాపాడుకోవాల్సి ఉందన్నారు. ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి సీఎం కేసీఆర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. ముస్లిం సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమాలు చేపట్టిందని అన్నారు. గత 9 ఏళ్లలో ముస్లింల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం12 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. గత ప్రభుత్వాలు మైనార్టీలను పట్టించుకోలేదని, మైనార్టీల బాగోగులు చూసింది తామేనని చెప్పారు. తాము అన్ని వర్గాల విశ్వాసాలను కాపాడుతున్నామని సీఎం చెప్పారు. మన రాష్ట్ర ఆదాయం పెరిగిందన్న కేసీఆర్ .. తెలంగాణ దరిదాపుల్లో కూడా మరో రాష్ట్రం లేదని తెలిపారు. అన్ని రంగాల్లో తెలంగాణ ముందుందని చెప్పారు. దేశం కూడా మన రాష్ట్రం లాగే అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమని వెల్లడించారు.

మిగతా... 2లో



## కాంగ్రెస్ నేత రాహుల్‌తో నితీశ్,తేజస్వీ భేటీ

- తాజా రాజీయాలు..విపక్షాల ఐక్యతపై చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (ప్రజా మంటలు) : బీహార్ సీఎం నితీశ్ కుమార్, డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ బుధవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ ముఖ్యనేత రాహుల్ గాంధీని కలిశారు. ఢిల్లీ చేరుకున్న సీఎం నితీశ్ కుమార్, తన డిప్యూటీ తేజస్వీతో కలిసి మల్లికార్జున్ ఖర్గే నివాసానికి బుధవారం వెళ్లారు. అక్కడకు వచ్చిన రాహుల్ గాంధీ సమక్షంలో వారంతా కలిసి మాట్లాడుకున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్షాల ఐక్యత గురించి చర్చించారు. సీఎం నితీశ్ కుమార్ ఇతర ప్రతిపక్ష నేతలతో కూడా సమావేశం కానున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని గద్దెదించేందుకు ప్రతిపక్షాలను ఒకతాటిపైకి తెచ్చేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా బీజేపీకి వ్యతి రేకంగా కలిసి వచ్చే ప్రతిపక్ష పార్టీల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల పలువురు నేతలతో ఆయన మాట్లాడారు. డీఎంకే చీఫ్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, శివసేనకు చెందిన మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రేను సంప్రదించారు. రాబోయే రోజుల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన అగ్ర నాయకులతో మల్లి కార్జున్ ఖర్గే సమావేశం కానున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓడించే లక్ష్యంగా వారితో చర్చలు జరుపనున్నారు.

### దేశంలో కొనసాగుతున్న

# కరోనా వ్యాప్తి


- కొత్తగా 7,830 కరోనా కేసులు నమోదు
- 11 మంది మృత్యువాత
- వచ్చే రెండు వారాల్లో పెరగనున్న కరోనా కేసులు
- కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రకటన

న్యూఢిల్లీ,ఏప్రిల్11(ప్రజా మంటలు) : దేశంలో కరోనా వ్యాప్తి కొనసాగు తోంది. గత నాలుగు రోజులుగా 5 వేలకు పైనే కొత్త కేసులు నమోదవుతున్నాయి. తాజాగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. గడిచిన 24 గంటల వ్యవధిలో 7,830 కరోనా కేసులు నమోదయ్యాయి. 11 మంది మృతి



చెందారు. ఢిల్లీలో కరోనా కేసులు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా రోజువారీ పాజిటివ్ కేసులు వెయ్యికి చేరువ య్యాయి. మంగళవారం రాత్రి వరకు ఢిల్లీలో 980 మంది కోవిడ్ వైరస్ బారినపడ్డారు. దీంతో గతేడాది ఆగస్టు 20 తర్వాత ఒకే రోజు ఇన్ని కేసులు నమోదవడం ఇదే మొదటిసారి. గత ఆగస్టు 20న ఢిల్లీలో 1,190 కేసులు రికార్డయ్యాయి. మంగళవారం 3772 మందికి కరోనా పరీక్షలు చేయగా.. ప్రతి నలుగురిలో ఒకరికి పాజిటివ్ వచ్చింది. దీంతో పాజిటివిటీ రేటు 25.98 శాతానికి పెరిగింది. ఢిల్లీలో మొత్తం కేసుల సంఖ్య 20,16,101కి చేరాయి. ఇందులో 26,545 మంది మర ణించారు. 2876 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. 170 మంది దవా ఖానలో చికిత్స పొందుతున్నారు. కరోనా వైరస్

మిగతా... 2లో



### రాష్ట్రంలో పెరుగుతున్న

# ఎండల తీవ్రత

### ఉమ్మడి ఆదిలాబాద్‌లో 44 డిగ్రీల నమోదు

హైదరాబాద్,ఏప్రిల్12(ప్రజా మంటలు) : తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి. ఉదయం నుంచి భానుడు ప్రతాపం చూపుడుతున్నాడు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటాయి. ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం వణికిపోతున్నారు. రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. మరో వైపు బుధవారం నుంచి మరో ఐదు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరించింది. సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు అధికంగా ఉష్ణోగ్రతలు పెరిగే

మిగతా... 2లో

### అధికార పార్టీ నిర్లక్ష్యంతోనే

# కారేపల్లి ఘటన

- నలుగురు మృతికి ఎవరు బాధ్యులు
- మండిపడ్డ రేవంత్, బండి సంజయ్

ఖమ్మం,ఏప్రిల్12(ప్రజా మంటలు): ఖమ్మంజిల్లా కారేపల్లి ఘటనపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతల అత్యుత్సాహంతోనే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ.. ఖమ్మం ప్రభుత్వాస్పత్రి ముందు కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. పేలుడు ఘటనలో మృతి చెందిన, గాయపడిన

మిగతా... 2లో



## కెటిఆర్ కనుసన్నల్లో...

# సిట్ విచారణ

- ఇంతపెద్ద తతంగం జరిగినా ప్రక్షాళన ఏదీ
- 17న నిరుద్యోగులతో ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- తూతూమంత్రంగా సిట్ విచారణ
- వైఎసార్ టిపి అధ్యక్షురాలు షర్మిల

హైదరాబాద్, ఏప్రిల్12 (ప్రజా మంటలు): టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీలో సిట్ విచారణపై వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. ఇదంతా కెటిఆర్ కనసన్నల్లో సాగుతోందని మండి పడ్డారు. టీఎస్ పీఎస్సీలో లీక్ అయినవి 15 పేపర్లు, రద్దు అయినవి 6 పరీక్షలు, రోడ్డున పడ్డది 10లక్షల మంది నిరుద్యోగులు. 'కీలక నిందితులు' అని తేల్చింది ఇద్దరిని మాత్రమే. ఇదీ చిన్న దొర ఆధ్వర్యంలో నడిచిన సిట్ రిపోర్టు అంటూ వ్యాఖ్యలు చేశారు. గతంలో డ్రగ్స్ కేసు, ఎమ్మెల్యేల కొనుగోలు కేసులాగే టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల కుంభకోణాన్ని సిట్ నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఒక్క పేపర్ లీక్ అయితే బయటికి పొక్కే విషయం, 15 పేపర్లు లీక్ అయ్యేదాకా బయటకు రాలేదంటే ఇందులో

మిగతా... 2లో



## ప్రజానాడి




### నిబంధనలకు విరుద్ధంగా...

# భవన అనుమతులు

- బంజారాహిల్స్, జూబ్లీ హిల్స్‌లో బహుళ అంతస్థులు
- డి-9 గ్యాంగ్ పనేనంటూ రేవంత్ ఆరోపణలు

హైదరాబాద్,ఏప్రిల్12(ప్రజా మంటలు) : నిబంధ నలకు విరుద్ధంగా గతంలో ఎప్పుడూ లేనంత అక్రమంగా.. బంజారాహీల్స్, జూబ్లీ హీల్స్ ప్రాంతాల్లో నిర్మాణాలకు అను మతులు ఇచ్చారని, దీంతో బహుళ అంత స్థుల భవనాలు లేచాయని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రత్యేక నిబంధనలు ఉన్నా వాటిని కాదని నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. కేబీఆర్ పార్క్ దగ్గర నిర్మాణాలకు కూడా ప్రత్యేక నిబంధనలు ఉన్నాయని చెప్పారు. అందుకే పార్క్ చుట్టూ కమర్షియల్ కాంప్లెక్స్‌లు తక్కువగా ఉన్నాయని వెల్లడించారు. కేసీఆర్ వచ్చాకే కేబీఆర్ పార్క్ చుట్టూ నిర్మాణాలు పెరిగాయన్నారు. బీసీ స్టడీ సర్కిల్ సెంటర్ దగ్గర నిజాం హెరిటేజ్

మిగతా... 2లో



### 6060 రెంజ్ రోవర్ కార్ నెంబర్...

# ఎవరిదో చెప్పాలి..?

**మొదటిపేజీ తరువాయి..**
అయిన సుఖేష్ చంద్రశేఖర్ ప్రస్తుతం ఢిల్లీ జైలులో ఉన్నాడు. ఎమ్మెల్సీ కవితతో వాట్సాప్ చాటింగ్ వివరాలు అంటూ 20 పేజీల లేఖను.. తన లాయర్ ద్వారా విడుదల చేశారు సుఖేష్. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, సత్యేంద్రజైన్ ఆదేశాల మేరకు హైదరాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో 15 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తన లేఖలో స్పష్టం చేశాడు సుఖేష్. ఎమ్మెల్సీ కవిత పేరును.. తన ఫోన్ నెంబర్ లో కవిత అక్క టీఆర్ఎస్ పేరుతో సేవ్ చేసుకున్నాడు. కవితతో చాటింగ్ చేసినట్లు చెబుతున్న ఆరు పేజీల చాట్ వివరాలను వెల్లడించాడు సుఖేష్. అక్కా.. అక్కా అంటూ పరుమార్లు తెలుగులోనూ చాట్ చేయటం విశేషం.

### రాష్ట్రంలో పెరుగుతున్న

# ఎండల తీవ్రత

**మొదటిపేజీ తరువాయి..**
అవకాశం ఉందని తెలిపింది. మరో వైపు రాష్ట్ర ఉష్ణోగ్రతలు సైతం స్వల్పంగా పెరిగాయి. దాంతో జనం ఉక్కపోతతో ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో బుధవారం 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో అత్యధికంగా 44.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో 44.3, చాప్రాలా (ఆదిలాబాద్) 43.8, జూలూర్‌పాడ్ (కొత్తగూడెం) 43.8, అర్లి–టీ (ఆదిలాబాద్) 43.1, కొమ్మెర (మంచిర్యాల) 43, మణుగూరు (కొత్తగూడెం) 42.9, మెండోరా (నిజామాబాద్) 42.9, కానాయిపల్లి (వనపర్తి) 42.8, జైనా (జగిత్యాల) 42.8, ముప్కల్ (నిజామాబాద్) 42.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని టీఎస్‌డీపీఎస్ తెలిపింది.మరో వైపు గురువారం నుంచి ఐదు రోజుల వరకు పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. గురు వారం అన్ని జిల్లాల్లోనూ సగటున 38–44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలున్నాయని పేర్కొంది. అయితే, భారీగా పెరుగుతున్న ఎండలతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. ఇండ్ల నుంచి బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. మరో వైపు పెరుగుతున్న ఉష్ణోగ్రతలో వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, అందరూ తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికా రులు సూచిస్తున్నారు. ఎండల నేపథ్యంలో రోజూ తప్పనిసరిగా వీలైనంత ఎక్కువగ నీటిని తీసుకోవాలని.. మజ్జిగ, పండ్ల రసాలు, నిమ్మరసం తాగాలని చెప్పారు.

### కెటిఆర్ కనుసన్నల్లో...

# సిట్ విచారణ

**మొదటిపేజీ తరువాయి..**
ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేదంటారా? అని ప్రశ్నించారు. సర్వర్ నుంచి పేపర్స్ లీక్ అయ్యాయంటే ముఖ్యమైన మంత్రి కేటీఆర్ ప్రమేయం లేదంటారా? అని నిలదీశారు. ఇంత జరిగినా బోర్డును ప్రక్షాళన చేయలేదంటే ఇంకా కొలువులు అమ్ముకునే ఉద్దేశం తమకుందా అంటూ వైఎస్సార్టీపీ చీఫ్ మండిపడ్డారు. మీరు నిర్దోషులైతే సీబీఐ దర్యాప్తుకు ఎందుకు భయపడుతున్నట్లు?. నిరుద్యోగుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారా? అంటూ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలువులు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నా సిగ్గురాని ఈ ప్రభుత్వానికి.. నిరుద్యోగుల గోస పట్టదన్నారు. నిరుద్యోగుల కోసమే టీ – సేవ్ ఏర్పడిందని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులకు న్యాయం జరిగే దాకా పార్టీలకు అతీతంగా టీ – సేవ్ పోరాడుతుందన్నారు. ఇందులో నిరుద్యోగులు, విద్యార్థులు కూడా భాగస్వాములై ఈ నెల 17న ఇందిరాపార్క్ వద్ద జరిగే నిరాహార దీక్షకు పెద్ద ఎత్తున తరలివచ్చి, ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టాలని వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు.

# తెలంగాణలో హ్యాట్రిక్ సాధిస్తాం

### కెసిఆర్ సారధ్యంలోమరోమారు ప్రభుత్వ ఏర్పాటు

### సిరిసిల్ల పర్యటనలో మంత్రి కెటిఆర్

**రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్12(ప్రజా మంటలు):** తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో గెలవడం ద్వారా కెసిఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కెటిఆర్ అన్నారు. 60 లక్షల మంది బిఆర్ఎస్ సభ్యులు రంగంలోకి దిగి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు తెలియ



చేయాలన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోజరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఏదో ఒక రూపంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి సాయం అందుతోందన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పై మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. మోదీ ఎవనికి దేవుడు? అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. సిలెండర్ ధర పెంచినందుకి దేవుడా? అని అగ్రహం వ్యక్తం చేశారు. ప్రియమైన ప్రధాని కాదు..పిరమైన ప్రధాని అని విమర్శించారు. అప్పులు ఆకాశంలో.. ఆదాని ఆకాశంలో..పేదోడి మాత్రం పాతాళంలో అని మండిపడ్డారు. మసీదులు తవ్వడానికే ఎంపీ అయ్యావా? అంటూ బండి సంజయ్ పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ వారం ఏ దేవుడు..అన్న పాట తప్ప సంజయ్ దగ్గర ఏమీ లేదన్నారు. మతాన్ని అడ్డు పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో వినోద్‌ను కాకుండా బండి సంజయ్‌ను ఎన్నుకోవడం వల్ల జిల్లా పరువు పోయిందన్నారు.

# అందుబాటులోకి వ్యవసాయ కళాశాల భవనాలు

### భవన సముదాయాలను ప్రారంభించిన మంత్రులు : 35 ఎకరాల్లో అత్యాధునికంగా నిర్మాణం

**రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్12(ప్రజా మంటలు) :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల సమీపంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కళాశాల నూతన భవన సముదాయాలను మంత్రులు కేటీఆర్, నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం భవన సముదాయాలను పరిశీలించారు. మంత్రుల వెంట అతిథులుగా శాసనసభా సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు చెన్నమనేని రమేశ్‌బాబు, రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరయ్యారు. 2018 ఆగస్టు 9న తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో వ్యవసాయ కళాశాల భవనాల సముదాయానికి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే ఏడాది పీజేటీఎస్ఏసీ ఆధ్వర్యంలో ఎంసెట్ ద్వారా విద్యార్థుల అడ్మిషన్లు ప్రారంభం కాగా, సర్దాపూర్‌లోని వ్యవసాయ పాలిటెక్నిల్ కళాశాలలో తరగతులను ప్రారంభించారు. మొదటి బ్యాచ్‌లో 56 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందగా, వారు 2022 ఆగస్టులో వ్యవసాయ డిగ్రీలో పట్టభద్రులయ్యారు. ఒక బ్యాచ్ పూర్తి కాగా, ప్రస్తుతం బీఎస్సీ అగ్రికల్చర్‌లో 190 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. కొత్త భవనంలోకి మార్చిన తర్వాత మరిన్ని కోర్సులతోపాటు ప్రతి విభాగంలో 120 సీట్లకు అప్‌గ్రేడ్ చేయనున్నారు. ప్రస్తుతం 23 మంది బోధన, 19 మంది బోధనేతర సిబ్బంది ఈ డిగ్రీ కళాశాలలో సేవలు అందిస్తున్నారు. తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల్ల శివారులో 35 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 69.50 కోట్లతో సకల వసతులతో ప్రత్యేక భవనాన్ని నిర్మించారు. సిరిసిల్ల, సిద్దిపేట, హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కనే అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థుల సౌకర్యార్థం 16 ఎకరాల్లో జీ ప్లస్ 2 పద్ధతిలో కళాశాల భవనం, విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరు హాస్టళ్లు, 19 ఎకరాల్లో వ్యవసాయ పరిశోధనా క్షేత్రం, ఫాంలాండ్స్‌ను నిర్మించారు. ఆధునిక టెక్నాలజీతో నూతన ప్రాంగణాన్ని అందుబాటులోకి తెచ్చారు. అత్యాధునిక వసతులతో కూడిన కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రయోగశాలలు,



సెమినార్ హాళ్లు, అధ్యాపకుల గదులు, అసోసియేషన్ డీన్ చాంబర్, మోడ్రన్ లైబ్రరీని ఏర్పాటు చేశారు. ఈ కళాశాల రాష్ట్రంలోనే రెండోది కావడం జిల్లాకే గర్వకారణం. వ్యవసాయ కళాశాల వల్ల ఇటు వ్యవసాయ శాస్త్రవేత్తలు తయారు కావడమే కాకుండా, పేద, మధ్య తరగతి విద్యార్థులకు వరంగా మారనున్నది. ఈ నేపథ్యంలో సాంకేతిక విద్య వ్యవసాయంలో నిర్ణయాత్మక పాత్రను పోషించే అవకాశమున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్నది. మంత్రి కేటీఆర్ చొరవతో విద్యారంగంలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నది. సకల సౌకర్యాలతో కూడిన ప్రాథమిక విద్య నుంచి డిగ్రీ వరకు, ఉపాధినిచ్చే వృత్తి విద్యలోనూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసానిస్తూ సిరిసిల్లను విద్యాహారంగా తీర్చిదిద్దారు. రాష్ట్రంలోనే తొలి



కేజీ టూ పీజీ క్యాంపస్, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, వ్యవసాయ పాలిటెక్నిక్, వ్యవసాయ కళాశాల, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీలు, ఐటీఐ, నర్సింగ్, జేఎన్‌టీయూ కాలేజీలు వచ్చాయి. రాష్ట్రంలోనే తొలి ÷న్ ఆర్ట్స్ కళాశాల, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ కూడా ఏర్పాటైన విషయం తెలిసిందే. రాబోయే విద్యాసంవత్సరం నుంచి మెడికల్ కాలేజీ కూడా ప్రారంభం కానున్నది. దీంతో విద్యార్థులు స్థానికంగానే ఉన్నత విద్యాభ్యాసం చేసే అవకాశం లభిస్తున్నది. ఒకవైపు ఎడ్యుకేషన్ హబ్, మరోవైపు పరిశ్రమల రాకతో ఇండస్ట్రియల్ హబ్‌గా నిలువడంతో పాటు వేలాది మందికి ఉపాధి లభించనున్నది.

# దేశాన్ని కాపాడుకోవాలి...

**మొదటిపేజీ తరువాయి..**
ఈ దేశం మనందరిది.. చివరి రక్తపు బొట్టు వరకు దేశం కోసం పోరాడాలి అని కేసీఆర్ పిలుపు నిచ్చారు. ఆవేశంతో కాదు.. ఆలోచనతో ఈ దేశాన్ని కాపాడుకుందాం. దేశాన్ని కాపాడుకునేందుకు



అన్ని విధాలుగా ప్రయత్నిస్తాం. ఎన్ని ఇబ్బందులు వచ్చినా చివరకు న్యాయమే గెలుస్తుంది. గంగాజమునా తెహజీబ్ సంస్కృతి విశిష్టమైంది అని కేసీఆర్ పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. 9 ఏండ్ల కిందట తెలంగాణ అంటేవెనుకబడింది అనేవారు. ఇప్పుడు అభివృద్ధిలో మన దరిదాపుల్లో ఏ రాష్ట్రం కూడా లేదు. తలసరి ఆదాయం తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో మైనార్టీలకు పదేండ్లలో కాంగ్రెస్ ఖర్చు చేసింది కేవలం రూ. 1200 కోట్లు మాత్రమే. కానీ తెలంగాణ ప్రభుత్వంలో మైనార్టీల కోసం గత 9 ఏండ్లలో రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టాం అని తెలిపారు. మనం అభివృద్ధి చెందుతున్నంతగా మిగతా రాష్ట్రాల్లో అభివృద్ధి లేదు. తాగు, సాగు నీరు, కరెంట్ సమస్యలు పరిష్కరించ ుకున్నాం. మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీకి ఘనస్వాగతం



లభించింది. దేశం కూడా మనలాగే అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ ఇఫ్తార్ విందులో మంత్రులు మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్, మల్లారెడ్డి, సానియా మీర్జా, ముస్లిం మతపెద్దలతో పాటు 13 వేల మంది ముస్లింలు పాల్గొన్నారు. ముస్లిం చిన్నారులకు కేసీఆర్ రంజాన్ కానుకలు అందించారు. దీంతో ఆ పిల్లలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మైనార్టీల గురుకుల విద్యార్థులకు సీఎం కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నిర్లక్ష్యంతోనే కారేపల్లి ఘటన

**మొదటిపేజీ తరువాయి..**
వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పిసిసి చీఫ్ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ ఆనందానికి సామాన్యులు బలయ్యారని మండిపడ్డారు. కారేపల్లి ఘటనపై తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి బీఆర్ఎస్ నేతల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన బీఆర్ఎస్ నేతలపై హత్యాయత్నం కేసు చేసి కఠినంగా శిక్షించాలన్నారు బండి సంజయ్.ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో అపశ్రుతి చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. సమావేశానికి బీఆర్ఎస్ నేతల రాక సందర్భంగా కార్యకర్తలు బాణసంచా పేల్చుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. బాణసంచా నిప్పురవ్వలు సమీపంలోని గుడిసెపై పడి మంటలు అంటుకున్నాయి. ఇది చిన్న చిన్నగా మొదలై పెద్ద ఎత్తున సమీపంలోని మరిన్ని గుడిసెలకు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు.
సిలిండర్ పేలుడు ధాటికి పోలీసు కానిస్టేబుల్ సహా ఏడుగురు గాయపడ్డారు. బీఆర్ఎస్ కార్యకర్తల అత్యుత్సాహంతో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. తీవ్రగాయాలతో ఆరుగురు ఖమ్మంలోని వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడ్డవారిలో కార్యకర్తలు, పోలీసులు, జర్నలిస్టులు ఉన్నారు.

# భారాసా ఆత్మీయ సమ్మేళనంలో అపశ్రుతి

**మొదటిపేజీ తరువాయి..**
హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందటం బాధాకరం అన్నారు. మృతులు, క్షతగాత్రుల గురించి మంత్రి హరీశ్‌రావు ఆరా తీశారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి, అత్యున్నత వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరం అయితే క్షతగాత్రులను నిమ్స్



ఆసుపత్రికి తరలించి, అత్యున్నత వైద్యం అందించాలని ఆదేశించారు. అగ్నిప్రమాద ఘటనపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం ఘటనపై కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలతో, అధికారులతో కేటీఆర్ మాట్లాడారు. మృతుడి కుటుంబం, క్షతగాత్రులను ఆదుకుంటామన్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కేటీఆర్ ఆదేశించారు. చీమలపాడు వద్ద నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వర్ రావు, వైరా ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అయితే నేతలను ఆహ్వానిస్తూ కార్యకర్తలు బాణాసంచా పేల్చారు. దీంతో ఆ నిప్పురవ్వలు ఎగిరిపడి సభా ప్రాంగణానికి 200 మీటర్ల దూరంలో ఉన్న గుడిసెపై పడ్డాయి. దీంతో గుడిసెలో ఉన్న గ్యాస్ సిలిండర్‌కు మంటలు అంటుకుని అది పేలిపోయింది. దీంతో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో ఒకరు మృతి



చెందారు. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులకు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

### ప్రమాద మృతుల కుటుంబాలకు పదిలక్షల సాయం: వెల్లడించిన మంత్రి పువ్వాడ

ప్రమాదంలో గాయపడ్డ,పచనిపోయిన చీమలపాడు బాధిత కుటుంబాలకు రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. క్షతగాత్రులకు రూ.2లక్షల ఆర్థిక సాయంతో పాటు వైద్యానికి అయ్యే ఖర్చును పూర్తిగా భరించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కారేపల్లి మండలం చీమలపాడులో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి సమీపంలో సిలిండర్ పేలడంతో ఇద్దరు కార్యకర్తలు మృతి చెందగా..



పలువురు గాయపడ్డారు. మరో వైపు ఘటనపై సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కార్యకర్తలు మృతి చెందడం బాధాకరమన్నారు. మరణించిన కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యమందించేలా చర్యలు చేపట్టాలని నేతలకు సూచించారు.

### నిబంధనలకు విరుద్ధంగా

# భవన అనుమతులు

**మొదటిపేజీ తరువాయి..**
బిల్డింగ్ ఉండేదని.. దాన్ని నిబంధనలకు విరుద్ధంగా కూలగొట్టారని ఆరోపించారు. హెరిటేజ్ బిల్డింగ్ ను కుర్రా శ్రీనివాస రావు అనే వ్యక్తి కొన్నారని వెల్లడించారు. శ్రీనివాస రావుకు అనుమతుల కోసం కొంత భూమిని అడిగారని ఆరోపించారు. గ్రీన్‌జోన్‌లో ఉన్న వారసత్వ బిల్డింగ్‌ను కూలగొట్టి కొత్త నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చారని ఆరోపించారు. గ్రీన్ జోన్‌లో కొత్త నిర్మాణానికి ఎలా అనుమతి స్తారని నిలదీశారు. రూల్స్ విరుద్ధంగా కొత్త భవనానికి అనుమతి చ్చారని ఆరోపించారు. 5 అంతస్తుల భవనానికి పర్మిషన్ ఇవ్వని చోట.. 21 అంతస్తులకు పర్మిషన్ ఇచ్చారని తెలిపారు. 3 వేల గజాల స్థలంలో 21 అంతస్థులకు ఎలా పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు. పక్కనే ఉన్న బసవతారకం ఆస్పత్రికి 3 అంతస్తుల కంటే ఎక్కువ పర్మిషన్ ఇవ్వలేదన్నారు. ఏడుగురు ఐఏఎస్ లు, ఇద్దరు తండ్రీ కొడుకులు కలిసి డీ 9 గ్యాంగ్ గా మారారని విమర్శించారు. 20 శాతం భూములు రాసిచ్చిన వారికే నిర్మాణాలకు అనుమతిచ్చారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 21 అంతస్థుల అపార్ట్ మెంట్ వల్ల కేబీఆర్ పార్క్ దగ్గర భారీగా ట్రాఫిక్ సమస్యలు వస్తాయన్నారు. కేసీఆర్ దుర్మార్గపు పాలనకు ఇది పరాకాష్ట అని ..మీ చేతిలో రాష్ట్రాన్ని పెడితే ఇంత విధ్వంసం సృష్టిస్తారా అని మండిపడ్డారు రేవంత్. సింగపూర్ మలేషియాల మాదిరిగా ఇక్కడ భవనాలు కట్టడం కాదని..మీరు అక్కడికే వెళితే ఇక్కడి ప్రజలు సుఖశాంతులతో ఉంటారని ఎద్దేవా చేశారు.

### దేశంలో కొనసాగుతున్న

# కరోనా వ్యాప్తి

**మొదటిపేజీ తరువాయి..**
వ్యాప్తి పెరుగుతుండటంతో ప్రజలు కరోనా నిబంధనలను పాటించాలని అధికారులు సూచించారు. ప్రతిఒక్కరూ బూస్టర్ డోస్ తీసుకోవాలని కోరారు. మహారాష్ట్రలోని ముంబైలో అధికారులు కఠినంగా నిబంధనలను అమలు చేస్తున్నారు. ముంబైలోని దవాఖానల్లో మాస్కు ధరించడాన్ని తప్పనిసరి చేస్తూ బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయం తీసుకుంది. కరోనా వైరస్ వ్యాప్తి పెరుగుతుండటంతో ప్రజలు కరోనా నిబంధనలను పాటించాలని అధికారులు సూచించారు.

### వచ్చే రెండు వారాల్లో పెరగనున్న కరోనా కేసులు

వచ్చే రెండు వారాల్లో అంటే.. ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు.. 15 రోజులపాటు దేశంలో కరోనా కేసులు భారీగా పెరుగుతాయనే సంచలన విషయాన్ని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించింది. బుధవారం.. దేశంలో కరోనా కేసులపై రివ్యూ నిర్వహించిన తర్వాత.. ఈ మేరకు అంచనాకు వచ్చారు అధికారులు. 11వ తేదీ ఒక్క రోజే అత్యధికంగా 7 వేలకు పైగా కరోనా పాజిటివ్ కేసులు నమోదు కావటంపై అధికారులు సుదీర్ఘంగా చర్చించారు. వచ్చే రెండు వారాల్లో భారీగా కేసులు ఎందుకు పెరుగుతాయి అనే విషయాన్ని కూడా వివరించారు. కొత్త వేరియంట్ ఎక్స్‌బీబీ.1.16 కారణంగా కరోనా వేగంగా వ్యాప్తి చెందుతున్నప్పటికీ తీవ్రత తక్కువగా ఉన్నట్లుగా వైద్య వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం కరోనా ఎండమిక్ దశలో ప్రవేశిస్తుందని, వచ్చే రెండు వారాల్లో కేసులు పెరుగుతాయని తెలిపింది. ఆ తరువాత కేసులు తగ్గుతాయని అంచనా వేసింది. అటు దేశవ్యాప్తంగా మళ్లీ కరోనా కేసులు పెరుగుతుండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. గడిచిన 24 గంటల వ్యవధిలో 7,830 కరోనా కేసులు నమోదయ్యాయి. 11 మంది మృతిచెందారు. గతేడాది ఆగస్టు తరువాత ఒకే రోజు ఇన్ని కేసులు నమోదవడం ఇదే మొదటిసారి.

# యూపి సర్కార్‌కు సుప్రీం అక్షింతలు

### రెవెన్యూ బకాయిలపై ఎన్ఎస్ఎ ప్రయోగించడపై ఆక్షేపణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్12(ప్రజా మంటలు):** రెవెన్యూ బకాయిలు అంశంలో సమాజ్‌వాదీ పార్టీ నేతపై జాతీయ భద్రతా చట్టం ప్రయోగించడంపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఆక్షేపణ తెలిపింది. తెలివి లేకుండా చేసిన పనిగా ఉత్తరప్రదేశ్ సర్కార్‌పై అక్షింతలు వేసింది. అధికార పరిధిపై సరైన కసరత్తు చేయలేదని పేర్కొంటూ కేసును కొట్టివేసింది. పిటిషనర్‌కు స్వేచ్ఛ ప్రసాదిస్తూ వెంటనే అతన్ని విడిచిపెట్టాలని ఆదేశించింది.మొరాదాబాద్‌లో ఒక ఆస్తికి సంబంధించిన రెవెన్యూ బకాయిలపై వివాదం నెలకొనడంపై సమాజ్‌వాదీ పార్టీ నేత యూసుఫ్ మాలిక్‌పై గత ఏడాది ఏప్రిల్‌లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఎన్ఎస్ఏ ప్రయోగించింది. ఈ కేసు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎస్.కె.కౌల్, ఎ.అమానుల్లా సారథ్యంలోని ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. యూసుఫ్ మాలిక్‌పై ఎన్ఎస్ఏ కేసు ప్రయోగించడంపై ధర్మాసనం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది ఎన్ఎస్ఐకి సంబంధించిన కేసా? అని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. అధికార పరిధి గురించి సరిగా అవగాహన లేకుండా, బుర్ర ఉపయోగించకుండా పెట్టిన కేసు. ఎన్ఎస్ఏ కింద ఈ కేసు ప్రొసీడింగ్స్‌ను మేము కొట్టివేస్తున్నాం. పిటిషనర్‌కు తక్షణం విముక్తి కల్గించాలని ఆదేశిస్తున్నాం అని ధర్మాసనం తీర్పుచెప్పింది.

# గుండెపోటుతో అసువులు బాసిన "ప్రజా ఉద్యమకారుడు"

- రెండున్నర దశాబ్దాలు నిశ్శబ్ద పోరాటం
- 50 ఏండ్ల ప్రజా సేవ
- ఓ హత్య, ఆర్టీసీ బస్సు దగ్ధం కేసులలో జైలు జీవితం
- బుగ్గారంలో "కమ్మరి లక్ష్మి నారాయణ" అంతిమయాత్ర పూర్తి



**బుగ్గారం ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ""ప్రజా ఉద్యమకారుడు"" కమ్మరి అలియాస్ ఏలేశ్వరం లక్ష్మీనారాయణ (68) గుండెపోటుతో మంగళవారం మధ్యాహ్నం మృతి చెందగా, బుధవారం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఏలేశ్వరం లక్ష్మి నారాయణ గతంలో సుమారు రెండున్నర దశాబ్దాల పాటు ప్రజా ఉద్యమకారుడిగా పోరాటం చేశాడు. గత 50 ఏండ్లుగా ప్రజా సేవలో ఆయన లీనమయ్యారు. గ్రామస్థుల సమాచారం మేరకు సుమారు 1980 నుండి 2005 వరకు ప్రజల పక్షాన నిలిచి తన న్యాయపోరాటాన్ని ప్రజల కోసం ప్రాణ త్యాగాలకు తెగించి కొనసాగించారు. బుగ్గారం తో పాటు సమీపంలోని పలు గ్రామాలలో జరుగుతున్న ఆనాటి అరాచకాలను, దోపిడీని, గుండాయిజాన్ని, దౌర్జన్యాలను, పంచాయితీ లలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ఆనాటి కాలంలోనే ఎంతో ధైర్యంగా ఎదుర్కొని, ప్రజలను చైతన్యం చేస్తూ, యావత్ ప్రజల గుండెల్లో క్రమశిక్షణ కలిగిన ఓ మంచి వ్యక్తిగా నిలిచి పోయాడు ఏలేశ్వరం లక్ష్మీనారాయణ. ఆనాటి ప్రజా పోరాటంలో భాగంగా లక్ష్మీనారాయణ అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుగ్గారం పరిసరాలలో జరిగిన ఆర్టీసీ బస్సు దగ్ధం కేసులో, బుగ్గారంలోని హనుమాన్ దేవాలయం ముందు జరిగిన ఓ హత్య కేసులో నిందారోపణలు ఎదుర్కొని రెండు పర్యాయాలు జైలు జీవితం కూడా గడిపారు. లక్ష్మీనారాయణ చేస్తున్న న్యాయమైన ప్రజా ఉద్యమాలను అడ్డుకునేందుకు ఆనాటి ఆరాచకశక్తులు తనపై అనేక కుట్రలు చేయడమే కాకుండా, పోలీసులతో కూడా చిత్ర హింసలు పెట్టించారు. లక్ష్మీనారాయణ కోసం తన తల్లిదండ్రులను కూడా చితక బాది, ఆయన భార్యాపిల్లలను కూడా అనేక రకాలుగా హింసించిన సందర్భాలు కూడా కోకొల్లలు. నిశ్శబ్దంగా, ఎంతో క్రమశిక్షణతో తన పని తాను చేసుకొని భార్యాపిల్లలను పోషించుకుంటూ ప్రజల కోసం పాటుపడి అనేక చిత్రహింసల పాలైన ఏలేశ్వరం లక్ష్మీనారాయణ ఎంతో న్యాయమైన వ్యక్తిగా, మంచితనంతో బుగ్గారం ప్రజల మన్ననలు పొందారు. తన స్వగ్రామం అయిన బుగ్గారంలో కులవృత్తిని నమ్ముకొని వడ్రంగి గా రైతులకు, ప్రజలకు ఎంతో నమ్మకంగా ఎంతో మెరుగైన సేవలు అందించారు. గత కొన్ని నెలల క్రితం గుండె జబ్బులకు గురైన లక్ష్మీనారాయణ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచేంత వరకు తన కులవృత్తినే నమ్ముకొని జీవించాడు. వడ్రంగి గా తాను పని చేస్తుండగానే మంగళవారం మధ్యాహ్నం హఠాత్తుగా గుండెపోటు రావడంతో లక్ష్మీనారాయణ గుండె ఆగిపోయి తుదిశ్వాస విడిచారు. తన ఏకైక కుమారుడు రమేష్, చిన్న సోదరుడు నందయ్య చారి విదేశాల నుండి రాగానే బుధవారం అంతిమయాత్ర నిర్వహించి బుగ్గారం గ్రామశివారున అంత్యక్రియలు పూర్తి చేశారు. మృతుడు లక్ష్మీనారాయణ ఇంటికి పెద్దకొడుకుగా కూడా అనేక బాధ్యతలు నిర్వహించారు. తండ్రి కమ్మరి అలియాస్ ఏలేశ్వరం వెంకయ్య వేదపండితులుగా పని చేసి అసువులు బాశారు. తల్లి లచ్చవ్వ, తోబుట్టువులుగా నలుగురు తమ్ముళ్లు, ఇద్దరు చెల్లెల్లు, భార్య, సంతానంగా ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు, వారి – వారి పిల్లా పాపలతో లక్ష్మీనారాయణ కుటుంబము ఎందరికో ఆదర్శంగా నిలిచింది. ఆయన ఆత్మ శాంతించాలని మనమంతా కోరుకుందాం. ఏది ఏమైనా లక్ష్మీనారాయణ లాంటి క్రమశిక్షణ కలిగిన ప్రజాఉద్యమకారులు ఇంకాఎంతో మంది పుట్టుకొచ్చి ప్రజల కోసం పాటు పడాలని మనమంతా ఆశిద్దాం......

**సంతాపం తెలిపిన ప్రముఖులు:**

ప్రజా ఉద్యమకారుడు లక్ష్మి నారాయణ అకాల మృతి పట్ల తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, మాజీ నీటి సంఘం చైర్మన్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పొలంపెల్లి మల్లేశం, కార్యదర్శి కూతురు పోచమల్లు, ప్రముఖ ఉద్యమకారులు కైలాసం, అహ్మద్ షరీఫ్, బుగ్గారం మండల వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచెందర్, మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్, బిఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పొన్నం సత్తయ్య, విద్యా కమిటీ చైర్మన్ మూల శ్రీనివాస్ గౌడ్, కల్లెడ పిఎసిఎస్ చైర్మన్ సందీప్ రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, నాయకులు నగునూరి నర్సాగౌడ్, కోడిమ్యాల రాజన్న, నగునూరి వెంకన్న, మాజీ ఎంపిటిసి నగునూరి చిన్న రామగౌడ్, మాజీ సర్పంచ్ లు కేతి లచ్చయ్య, సుద్దాల శరత్ చందర్ రావు, మాజీ ఉప సర్పంచ్ నగునూరి పెద్ద రామన్న గౌడ్, చుక్క మల్లారెడ్డిలతో పాటు పుర ప్రముఖులు, గ్రామప్రజలు, బంధు మిత్రులు పాల్గొని లక్ష్మీ నారాయణ మృతి పట్ల సంతాపం ప్రకటించారు. మృతదేహానికి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతిమయాత్ర లో పాల్గొన్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**జగిత్యాల ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో భారతీయ జనతా యువమోర్చా పట్టణ అధ్యక్షులు కొండ్రా రవితేజ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఏప్రిల్ 6 న బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



మరియు 14 ఏప్రిల్ బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బిజెవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల బిజెవైఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో సేవ సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 18 సంవత్సరాల నుండీ 55 సం. ల వరకు ఆరోగ్యంగా వున్న వ్యక్తులు ఎవరైనా రక్తదానం చేయొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ సింగ్, చింత అనిల్ (బి జె వై ఎం)జిల్లా ప్రధాన కార్యదర్శి), అరుణ్ యాదవ్ (బి జె వై ఎం )జిల్లా అధికార ప్రతినిధి) బోదనపు వినీత్ (బిజె వై ఎం నగర ప్రధాన కార్యదర్శి), నిఖిల్, వినీత్, కళ్యాణ్, వర్ధన్, మణికంఠ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరుదైన పుచ్చకాయలు పండించిన ఆదర్శ రైతు బండారి వెంకటేష్

**ఎమ్మెల్యే డా. సంజయ్ అభినందనలు**

**జగిత్యాల ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** సారంగపూర్ మండల పెంబట్ల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు బండారి వెంకటేష్ నాలుగు రకాల అరుదైనా పుచ్చకాయలు



పండించి ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు అందజేయగా ఎమ్మెల్యే రైతు ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రతి రైతు వినూత్న పంటల వైపు ఆలోచన చేసి లాభాలు అర్జించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాక్స్ ఛైర్మెన్ మల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బాధినేని వెంకటేష్ మరియు తెలు రాజు, మాజీ ఎంపీటీసీ గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**జగిత్యాల ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో వ్యవసాయ మార్కెట్ బీట్ బజార్ లో 2 ఎకరాలలో 4.5 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సమీకృత వెజ్ %ం% నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులనుఅధికారులు, నాయకులతో కలిసి



పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రజల సౌకర్యార్థం కోసమే సమీకృత మార్కెట్. పెరుగుతున్న జనాభా అవసరాల కోసం 2 ఎకరాలలో మార్కెట్ నిర్మాణం.చల్గల్ మార్కెట్ అభివృద్ధికి 8 కోట్ల నిదులు కేటాయింపు. వాలంతరీ క్షేత్రం నుండి 10 ఎకరాల స్థలం చల్ గల్ మార్కెట్ కి కేటాయింపు. లక్ష చదరపు అడుగులతో షేడ్ల నిర్మాణం. జగిత్యాల పట్టణంలో ప్రజల సౌకర్యార్థం పాత బస్ స్టాండ్ రైతు బజార్, టవర్ మార్కెట్, అంగడి బజార్ మార్కెట్, బీట్ బజార్ మార్కెట్ ల అభివృద్ధి. జగిత్యాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నాము. ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డా. నరేష్, స్థానిక కౌన్సిలర్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డిఈ రాజేశ్వర్, షకిల్, చిక్కుల భూమయ్య, జుంబర్తి శంకర్,ఖలీమ్, మల్లేశం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా బి.సి. యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ గా వొంటిపులి రాము

## తెలంగాణలో అయ్యనార్ ఆరాధన

- డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నేలపోగుల గ్రామ శివారులో మంగలి కుంట పైన అయ్యనార్ విగ్రహం వెలుగు చూసింది. డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి కొద్దికాలం నుండి తెలంగాణలో



అయ్యనార్ పై చారిత్రక పరిశోధన చేస్తున్నారు. ఈ విషయాన్ని జనగామలో బుధవారం వివరించారు. మొదటగా జనగామ మండలం ఎల్లంల గ్రామ పరిధిలో అయ్యల కుంట పై అయ్యనార్ విగ్రహం కనుగొన్నారు. చిత్తూరు జిల్లా మల్లాం గ్రామంలోని ఆలయంలో అయ్యనార్ విగ్రహం శిల్పాన్ని గుర్తించారు. ఈ క్రమంలో తన క్షేత్రస్థాయి పరిశోధనలో నేలపోగుల గ్రామాన్ని సందర్శించారు. సాధారణంగా తమిళనాడు కేరళలో కనిపించే అయ్యనార్ ఆరాధన తెలుగు రాష్ట్రాలలో వెలుగు చూడటం ప్రాధాన్యత సంతరించుకుంది. అయ్యనార్ గ్రామాలు, సరస్సులు, నదులు పంట పొలాలు మొదలైన వాటిని రక్షించే దేవుడు. బ్లాక్ గ్రానైట్ శిలను అర్ధవృత్తాకారంగా తొలిచి అయ్యనార్ శిల్పాన్ని చెక్కారు. శిగముడి ప్రత్యేకంగా ఉంది. విశాల వక్షస్థలంపై ప్రత్యేకంగా కనిపించే కంటాభరణాలు, దండ కడియాలు, కటి భాగంలో ఆభరణాలు కాళ్ళకు కడియాలు ఉన్నాయి. కుడి చేతిలో గుర్రపు కొరడా ధరించాడు, ఇది వంకర కర్రలా కనిపిస్తుంది. తమిళంలో సెండు అంటారు. అయ్యనార్ కి ఎడమవైపు వక్షస్థలంపై ఎటువంటి ఆచ్ఛాదన లేకుండా ఉన్న పుష్కల అనే పేరు గల అతని భార్య ఉంది. ఆమె చేతిలో ఒక





మట్టి కుండ ఉంది,కుడి వైపున గుర్రము ఉంది. అయ్యనార్ దిగువన రెండు కుక్కలు ఉన్నాయి. విగ్రహం వెనుక వైపు అనేక చిన్న చిన్న బద్దుల వలె (కప్ మార్క్స్) తొల్చినట్లు ఉన్నాయి. సుమారుగా సామాన్య సంవత్సరం 1600 నాటిదై ఉంటుంది. దీనిని బట్టి కాకతీయుల అనంతరం కూడా అయ్యనార్ ఆరాధన ఉన్నట్లు చెప్పవచ్చు. ఇదే పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి ఈ క్రమంలో తెలంగాణలో నేలపోగుల అయ్యనార్ విగ్రహం రెండవది. ఇదే నేలపోగుల గ్రామంలో జైన యక్షిని శిల్పాలు గతంలో బయల్పడినాయి. స్థానిక గ్రామస్తులు వీటిని పరిరక్షించవలసిన అవసరం ఉందని రత్నాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## టీఎస్ పీఎస్సి లీకేజీపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలి

- బిస్వాల్ కమిటీ సిఫార్స్ మేరకు ఉద్యోగాలను నింపాలి
- వైఎస్సార్టిపి జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ

**జగిత్యాల ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** నిధులు నియామకాల పేరిట సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన లీకేజీల మాయమైందని టిఎస్పీఎస్సి లికేజీపై సిబిఐ విచారణ జరిపించాలని, బిస్వాల్ కమిటీ సిఫార్స్ మేరకు నిష్పక్షపాతంగా ఉద్యోగాల భర్తీ చేపట్టాలని వైఎస్ఆర్టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ కోరారు. బుధవారం వైఎస్ఆర్టిపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరుద్యోగుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్ష్య 91వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని బిస్వాల్ కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ ప్రకారంగా ఉద్యోగాలన్ని భర్తీ చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా లీకేజీల పయనం కొనసాగుతోందన్నారు. టి.ఎస్.పి.ఎస్సి లో జరిగిన లీకేజీ అంశంపై సీబీఐ విచారణ జరిపించి నిరుద్యోగులకు విశ్వాసం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజ్ లు భారం కాకూడదని దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్. ఫీజ్ రీఎంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెడితే నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా నిరుద్యోగులకు 3 వేల 16 రూపాయల నిరుద్యోగ భృతి కల్పించాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. జిల్లా లో ఎస్సి, ఎస్టీ, బిసి లకు పోటీ పరిక్షలకు ప్రభుత్వం కల్పిస్తున్న సహకారాన్ని మరింతగా పెంచాలని చెదల సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టిపి జగిత్యాల, ధర్మపురి



నియోజకవర్గ కోఆర్డినేటర్లు గంగాధర్, స్రవంతి ప్రేమ సాగర్, మెట్ పెల్లి డివిజన్ రైతు అధ్యక్షులు లక్ష్మతి రెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ను కలిసిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గంగుల రాంగోపాల్. విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు చేదోడుగా ఉంటామని, అలాగే జగిత్యాల జిల్లాలో ప్రెస్ అకాడమీ కి దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టు కుటుంబాలకు త్వరలోనే సాయం అందుతుందని, వారి కుటుంబాన్ని అక్కున చేర్చుకొనే బాధ్యత అకాడమీదేనని అల్లం నారాయణ హామీ ఇచ్చారు.



## గుండి జగదీశ్వర్‌కు నంది అవార్డు ప్రధానం

**జగిత్యాల ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** ధర్మపురి పట్టణానికి చెందిన ప్రముఖ రేడియో టీవీ గాయకులు" జాతీయ అవార్డు గ్రహీత "తెలంగాణ రత్న అవార్డు గ్రహీత, వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్



రికార్డ్ హెూల్డర్ డా. గుండి జగదీశ్వర్ కు శోభకృతు నామ సంవత్సరం (2023) ఉగాది "నంది" పురస్కారం" కళా నిలయం సాంస్కృతిక సంఘ సేవ సంస్థ" హైదరాబాదు వారు "బలగం చిత్ర యూనిట్ " ద్వారా హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో అందజేశారు. ఈ అవార్డు కార్యక్రమంలో బలగం చిత్ర నటులు విజయలక్ష్మి, సురభి లలిత, సంజయ్, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వి. కృష్ణ మోహన్ రావు, దైవజ్ఞ శర్మ, ప్రముఖ నిర్మాత సిహెచ్ బద్రీనాథ్ పాల్గొన్నారు. గుండి జగదీష్ కు ఇది 108వ ఉత్తమ గాయకుడి అవార్డును సాధించినట్లు చెప్పారు.

## కవి, కళాకారుడు మాన్యపు భుజేందర్‌కు సన్మానం

**జనగామ ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** ఈనెల 9, 10 తేదీల్లో తిరుపతిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ, శ్రీశ్రీ కళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన



ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు 48 గంటల పాటుగా నిర్విరామంగా కార్యక్రమంలో భుజేంధర్ తమ కవితా గానం చేసి సన్మానం పొందారు. అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి,ఏపీ శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు హరి సర్వోత్తమ నాయుడు, తెలంగాణ శ్రీ శ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి కట్ల భాగ్యలక్ష్మి చేతుల మీదుగా భుజేందర్ సన్మానం స్వీకరించారు. పాలకుర్తి కవులు, కళాకారులు, సాహితీవేత్తలు భుజేందర్ ను అభినందించారు.

జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసిన జగిత్యాల పట్టణ సి.ఐ. గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన రామ్ చందర్ రావు



# కర్నాటకలో కాలం కలసి వచ్చేనా?

కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ప్రజాస్వామ్యంలో ప్రజలు నిరంతరాయంగా ఆదరించడానికి కూడా బలమైన కారణాలు ఉండాలి. ఊకదంపుడు ఉపన్యాసాలు ఎల్లవేళలా అండగా నిలవవు. అలాగే ప్రజలను మభ్య పెట్టే కార్యక్రమాలతో అధికారం సొంతం చేసుకోవడం కొంతవరకే చెల్లుతుంది. ఇప్పుడు కర్నాటకలో బిజెపి పరిస్థితి అలాగే ఉంది. డబుల్ ఇంజిన్ పేరుతో మభ్యపెట్టినా..ప్రజలకు బిజెపి అంటే పెద్దగా మక్కువ చూపడం లేదు. గతంలో కాంగ్రెస్, జెడిఎస్ ప్రభుత్వాలకు భిన్నంగా ..గొప్పగా బిజెపి పాలన లేదు. ఈ క్రమంలో తాజాగా జరుగబోతున్న ఎన్నికలు బిజెపికి అంత సునాయస విజయాన్ని సాధించి పెడతాయని అనుకోవడానికి లేదు. ఇవాళ కర్ణాటకలో గెలిచేందుకు మళ్లీ యడ్యూరప్పపై ఆధారపడడం, ఆయన కుమారుడికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తాననడం చూస్తుంటే..బిజెపి ప్రభ ఏపాటిగా ఉందో తెలుసు కోవచ్చు. ఇదొక్కటే కాదు.. మధ్యప్రదేశ్‌లో శివరాజ్‌సింగ్ చౌహాన్ తప్ప వేరే గత్యంతరం లేదు. రాజస్థాన్‌లో వసుంధరారాజే ఆధిపత్యానికి తలొగ్గి ఆమెకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న అంశాలపై చర్చ జరిగితే తమ బలహీనతలు బయట పడతా యేమోనని భయపడడం సస్పష్టంగా చూస్తున్నాం. కార్పొరేట్ సంస్థలే రాజకీయాలు, విధానాలు నిర్ణయించే స్థితికి రావడం దౌర్భాగ్యం కాక మరోటి కాదు. చివరకు తమ ప్రత్యర్థిగా ఎదుగుతున్న రాహుల్ గాంధీపై పాత కేసును త్రవ్వి తీసి ఆయనకు శిక్షపడేలా చేసి పార్లమెంట్ నుంచి బహిష్కరించడం వంటి పరిణామాల ద్వారా మోదీ, అమిత్ షాల ఆత్మవిశ్వాసం సన్నగిల్లిందా అన్న అనుమానాలు వస్తున్నాయి. సోషల్ మీడియాలో బిజెపి ప్రతిష్ట పెరుగుతుందనే భ్రమలు కల్పించడం..దేశాన్ని ఉద్ధరించామని చెప్పు కోవడం మినహా ప్రజల గురించి ఆలోచించే పరిస్థితుల్లో బిజెపి నాయకద్వయం లేదు. ఈశాన్య రాష్ట్రాల్లో విజయ గర్వంలో ఉన్న భారతీయ జనతాపార్టీకి మే 10న జరగబోతున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు పెద్ద పరీక్ష కాబోతున్నాయి. దక్షిణ భారతంలో బీజేపీ అధికారంలో ఉన్న ఈ ఏకైక రాష్ట్రంలో తిరిగి అధికారం నిలబెట్టుకోవడం ఇప్పుడు అగ్నిపరీక్ష కాబోతున్నది. అధికారంలో ఉన్న పార్టీని తిరిగి నెగ్గించే అలవాటు నాలుగు దశాబ్దాలుగా ఇక్కడ లేదు. 2008 ఎన్నికల్లోనూ, 2019లోనూ కూడా బీజేపీ స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి రాలేదు. అయినా మేకపోతు గాంభీర్యం ప్రదర్శించే నేతలు మెజారిటీ మార్కు దాటేస్తామని నమ్ముతున్నారు. సర్వేలు మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని ప్రచారంలో ఉంది. కాంగ్రెస్ విజయం ఖాయమని కొన్ని తేల్చేస్తే, బీజేపీ కాంగ్రెస్ హోరాహోరీ తప్పదని మరికొన్ని స్పష్టంచేస్తున్నాయి. పోటీ తీవ్రత బీజేపీ పెద్దలకు తెలియంది కాదు. ఎన్నికల ప్రకటనకు ఎంతోముందుగానే ఆరంభమైన కేంద్రపెద్దల పర్యటనలు, మోదీ ఏడుపర్యాయాల పర్యటనలు, శంకుస్థాపనలు, హడావుడి ఆరంభాలు ఆ పార్టీలో ఉన్న ఆందోళనలను తెలియచేస్తున్నాయి. మరోవైపు నాలుగు దశాబ్దాలుగా ఉన్న నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్లను రద్దుచేసి, బలమైన లింగాయత్, వొక్కళిగ కులాలకు చెరో రెండుశాతం పంచింది.



అధికార పక్షంమీద ప్రజావ్యతిరేకత అత్యధికంగా ఉన్నదని సర్వేలు చెబుతున్న తరుణంలో ఈ చర్యలు, హామీలు పార్టీని గట్టెక్కిస్తాయో లేదో చూడాలి. బీజేపీకి ఈ రాష్ట్రంలో విజయం దాని అప్రతిహత గమనానికీ, రాజకీయాధిపత్యానికీ కీలకం. దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ఠంగా విస్తరించివున్న స్థితిలో, కొత్తవ్యాప్తి అవకాశాలు తక్కువగా ఉన్న దశలో, కర్ణాటకలో ఓటమి దానికి ప్రమాదం. పార్లమెంటు స్థానాలను మూటగట్టి మరీ ఇస్తున్న కర్ణాటక తన పక్షాన ఉంటే, సార్వత్రిక ఎన్నికల్లో దేశంలోని ఇతరచోట్ల పొరపాటున నష్టాలు సంభవించినా పెద్ద సమస్య ఉండదు. 'ఆపరేషన్ కమలం'తో అడ్డుతోవల్లో అధికారంలోకి రావడం తప్ప, నేరుగా ఎప్పుడైనా గెలిచిందా అన్న ప్రశ్నకు ఈ ఎన్నికల్లో బీజేపీ సమాధానం ఇవ్వగలిగితే, తెలుగు రాష్ట్రాల్లో పోరాడే ధైర్యం, స్థైర్యం మరింతగా సమకూరుతాయి. వరుస పరాజయాలు చవిచూస్తున్న కాంగ్రెస్‌కు కర్ణాటక ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారింది. రాజకీయంగా నిలబడాలన్నా, విపక్షంలో పెద్దగా ఉండాలన్నా, సార్వత్రిక ఎన్నికలకు కదనోత్సాహంతో కదలాలన్నా ఈ పరీక్షలో కాంగ్రెస్ నెగ్గాల్సిందే. ఎన్నికలు ఏ స్థాయివైనా నిత్యసంసిద్ధతతో నిలబడే బీజేపీతో కలబడేందుకు సార్వత్రిక ఎన్నికలవరకూ కలబడాలన్నా కర్నాటకలో కాంగ్రెస్ సత్తా చాటితేనే భవిష్యత్ ఉంటుంది. అప్పుడే గెలిచే పార్టీకి మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ ఎన్నికలకు కూడా కర్ణాటక కొత్తశక్తిని ఇస్తుంది. కర్ణాటకలో కాంగ్రెస్ బలహీనంగా ఏమీ లేదు. వ్యవస్థాగత పునాది, బలమైన స్థానిక నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న సిద్దరామయ్య, శివకుమార్ మధ్య ఆధిపత్య పోరాటం ఉన్నా ఇద్దరూ బలమైన నేతలే. మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో ఉండడం కర్ణాటకలోని దళితులను ప్రభావితం చేస్తుందని నమ్ముతున్నారు. బీజేపీ పాలన అత్యంత అవినీతిమయమైనదిగా ప్రచారం చేస్తూ, ఉచిత విద్యుత్, ప్రతీ గృహిణికీ రెండువేల రూపాయల ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి ఇత్యాది ఆకర్షణీయమైన హామీలు గుప్పిస్తూ కాంగ్రెస్ యుద్ధం చేస్తోంది. గత ఎన్నికలతో పోల్చితే కాంగ్రెస్ ఓటువాటా రెండుశాతం హెచ్చిందని సర్వేలు చెబుతున్న నేపథ్యంలో, ప్రతికూలతలను అధిగమించి రాబోయే రోజుల్లో మరింత సానుకూలతను సాధించగలిగితే కాంగ్రెస్ గట్టెక్కగలదని విశ్లేషిస్తున్నారు. క్షేత్రస్థాయిలో జోడోయాత్ర ప్రభావం ఎంతో,రాహుల్ ఎదుర్కొంటున్న వేధింపుల విషయంలో ప్రజల మనోభిప్రాయం ఏమిటో కర్ణాటక ఫలితాల్లో తేలనుంది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మర్యాదగా అడుగుతా

విజయపురి రాజ్యములో విజయాల పంటలు అధికంగా పండేవి. ప్రయత్నమే సగం విజయమని నమ్మేవారు. అలాంటి రాజ్యంలో రాజయ్యకు ఇద్దరు కుమారులు నీలయ్య, జనార్ధనలు ఇద్దరు బడికి పోయేవారు.

నీలయ్య గురువులను చూస్తూ, వారు చెప్పింది శ్రద్ధగా విని నాకు విజయం కావాలి. నేను గొప్పవాణ్ణి కావాలని సదుద్దేశంతో చదివేవాడు. అందరితో కలిసిమెలిసి ఉండి ఎన్నెన్నో తెలుసుకుంటూ, తనకు తెలిసింది చెప్పేవాడు.



జనార్ధన్ ఎవరితో కలవకుండా పొగరుగా ఉండేవాడు. గురువులు చెప్పేది సరిగా వినేవాడు కాదు. నాకు అన్నీ తెలుసు అనుకుంటూ అందరిని తక్కువ చేసి మాట్లాడేవాడు.

ఇది గమనించిన రాజయ్య అయ్యో! వీడు ఈ విజయపురిలో చెడబుట్టినాడు. దారికి తేవాలి అనుకున్నాడు.

ఒకరోజు మొక్కై వంగంది మానై వంగదు కదా ఈ చిన్నతనంలోనే జనార్ధన్ మార్చాలి. అని రాజయ్య అనుకున్నాడు.

ఏరా జనార్ధన్ బావానందపురంకు పోయి సీతయ్య దగ్గర డబ్బులు తీసుకురా అంటూ ఉత్తరం రాసి ఇచ్చాడు. నేను పోను నాకు సైకిల్ తొక్కడం సరిగా రాదు. చేస్తేనే కదా పనులు తెలిసేది. నాకు అన్నీ తెలుసు అన్నాడు జనార్ధన్.

నాయనా నేను పోనా అంటూ నీలయ్య వచ్చాడు. వద్దురా నీకు వేరే పని ఉంది అన్నాడు రాజయ్య.

సరేలే ఆ ఉత్తరం ఇలా ఇవ్వు అని జనా జనార్ధన్ సైకిల్ ఎక్కాడు. ఇప్పుడు సైకిల్ అంత దూరం తొక్కలా, ఎంత దూరము ఎంత తొక్కినా ఊరు రాదే. అయినా వాళ్ళ ఇల్లు ఎక్కడ ఉందో ఏమో అనుకున్నాడు జనార్ధన్.

సైకిల్ తొక్కి తొక్కి అలసిపోయాడు జనార్ధన్. ఎండ వేడిమి ఎక్కువయింది. దానితో ఒక చెట్టు కింద నీడలో నిలబడ్డాడు. చల్లటి గాలికి జనార్ధన్ ఆగి పోయాడు. మళ్ళీ మళ్లీ పోదాము అని అనుకున్నాడు. మెల్లగా కాలు సాపాడు నిద్ర ముంచుక రావడంతో నిద్రపోయాడు.

ఏదో సప్పుడుకు మేలుకువ వచ్చింది. అమ్మో చీకటికి కమ్ముకునేలా ఉంది అంటూ లేసి సైకిల్ ఎక్కాడు. గబగబా తొక్కుతూ భావానందపూర్ చేరుకున్నాడు.

సీతయ్య ఇల్లు కనుక్కోవడం ఎలా అనుకున్నాడు. ఎదురుగా వచ్చిన వ్యక్తిని సీతయ్య ఇల్లు ఎక్కడ అని పొగరుగా అడిగాడు జనార్ధన్. అమ్మో వీడు ఇంత లేడు. వీని గర్వం తగ్గాలంటే, వీనికి సరైన ఇల్లు చెప్పకూడదు అని అనుకున్నాడు. వేరే వైపు అదిగో ఆ దారి వెంట పోతే చివరి ఇల్లు అని చూపిస్తాడు.

దారిలో మళ్ళీ ఒకరిని అలాగే అడిగాడు. అతను కూడా ఇలాగే మరోవైపు చూపాడు అలా మూడు వీధుల్లో తిరిగాడు. జనార్ధన్ ఆలోచనలో పడ్డాడు.

రాత్రి అవుతుంది సీతయ్య ఇల్లు దొరకపట్టడం ఎలా. నా మాట తీరు బాగాలేదా ఏందీ. అనుకున్నాడు. తెలుగు సారు మహేష్ అన్నట్లుగా అన్నలా మర్యాదగా మాట్లాడితే ఎవరైనా సరైన దారి చూపిస్తారేమో అనుకున్నాడు. మీరు కాస్త సహాయం చేయగలరా అని వినయంగా అడిగాడు అడిగిన తీరును బట్టి ఆ పెద్దాయన ఇల్లు ఇదే. సీతయ్య ఉన్నావా నీ గురించి ఎవరో అబ్బాయి వచ్చారు చూడు అంటూ పురమాయించాడు. అతని వెళ్ళిపోయాడు.

మాటకున్న విలువ ఇంత గొప్పదా! పని ఆపుకొని వచ్చి నాకు సహాయం చేశాడు. అని జనార్ధన్ సీతయ్య గారికి నమస్కరించాడు.

నాయన రాసిన ఉత్తరం ఇస్తూ వినయంగా నిలబడ్డాడు. బాబు రాత్రి అయింది ఈరోజు ఇక్కడే ఉండు రాత్రి పూట ప్రయాణం ప్రమాదం. అంత మంచిది కాదు. వీడు మా కొడుకు సుందరయ్య తో మాట్లాడుకుంటూ ఉండు. నీలాగే బడికి పోతున్నాడు అని కొడుకును పరిచయం చేస్తాడు. రాత్రి మంచి భోజనం పెట్టాడు ఎన్నెన్నో విషయాలు చెబుతూ సీతయ్య మాటలు శ్రద్ధగా విన్నాడు. ఎన్నో విషయాలు జనార్ధన్ కు తెలిసాయి. వడ్డించిన విస్తరిలాగా జనార్ధన్ ఉన్నాడు. వినయము విధేయతలు పెరిగాయి.

ఓహో అన్నకు విలువ ఎందుకు వచ్చిందో ఇప్పుడు తెలిసింది. నేను కూడా నేటి నుండి శ్రద్ధగా వింటాను. పనులు చేస్తాను. ఎదుటి వారితో మర్యాదగా మాట్లాడతాను. అనుకున్నాడు జనార్ధన్.

దానికి సుందరయ్య కూడా తోడు కావడం. సుందరయ్య తెలివైన విద్యార్థి. చిన్న తరగతి చదువుతున్నాడు.చిన్న తరగతి చదువుతున్నాడు. అతను కూడా మంచిగా మాట్లాడడంతో మంచిగా అనిపించింది.

జనార్ధన్ ను మార్చిన సీతయ్యకు లోలోనే నమస్కరించుకున్నాడు. రాజయ్య కొడుకులో మార్పు వచ్చినందుకు సంతోషించాడు.

-పెందోట వెంకటేశ్వర్లు,
సిద్దిపేట. 9440524546

# ప్రజల మనిషి శ్రీపాద రావు

### ఏప్రిల్ 13...శ్రీపాద రావు వర్ధంతి

దుద్దిళ్ళ శ్రీపాదరావు (మార్చి 2, 1935 - ఏప్రిల్ 13, 1999) సీనియర్ కాంగ్రెస్ శాసనసభ్యులు, శాసనసభ స్పీకరుగా పని చేశారు.

1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధా కిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించారు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన ఆయన ప్రాధమిక విద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడి చేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటి చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకో బడ్డారు.



వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనారు. పదవివస్తే ముఖం చాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగారు.

1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మేల్లెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించ గలుగుతారా? అనే అంశం పై స్వ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజక వర్గం నుండి పోటిగా సంజయ్ విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి పోటీ పడ్డారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. కరీంనగర్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ తరపున మంథని ప్రాంత ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయనకు పి. సి.సి. సభ్యునిగా స్థానం కల్పించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవి అలంకరించారు ఆ పదవికి వన్నె తెచ్చారని ఎంతో మంది ప్రముఖుల, రాజకీయ విశ్లేషకుల ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగిన రాజకీయ నాయకుడు కావడంతో ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి కనుక ప్రభుత్వ విధి - విధానాలపై అసెంబ్లీలో చురుకైన పాత్ర పోషించి, ఆ పదవికే వన్నె తెచ్చారని ఎంతో రాజకీయ విశ్లేషకులు కితాబిచ్చారు.

1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యారు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చారు. తన ఓటమికి విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి బాగాగులను ఎల్లవేళలా యోచించే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది. 1999 ఏప్రిల్ 13న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంతటా విషాద ఛాయలు అలుము కున్నాయి. మంథని ప్రాంతమంత శోక సాగరంలో మునిగి పోయింది. మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్య లోని అడవుల్లో శ్రీపాదరావు వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారనే వార్త తెలవగానే ప్రజలలో నక్సల్స్ పై ఆక్రోశం ఒక్కసారిగా ఉప్పెనల బయటికి వచ్చింది. ప్రజా నాడి అయిన శ్రీపాదరావును హత మార్చిన విషయం తెల్సుకున్న ప్రజలు నక్సల్స్ ను ఎవరిపైన మీ యుద్ధం ప్రజల పైననా? ప్రజా హృదయం పైననా?" అంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకున్ని నిష్కారణంగా హత మార్చిన నక్సల్స్ పై విమర్శలు వెల్లు వెత్తాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పతి పోరు బాట పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా విమర్శించారు.


అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు సైతం హుటా హుటిన మార్చురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరలి వచ్చారు. నక్సల్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వేల మందికి పైగా కన్నీటి పర్యంతమై శ్రీపాదరావు అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అనంతరం పీపుల్స్ వార్ అగ్రనాయకత్వం, కేంద్ర కమిటీ సభ్యుడు సంతోష్, శ్రీపాద రావును హతమార్చడం నక్సల్స్ యొక్క చారిత్రాత్మక తప్పిదం అని పేర్కొన్నాడు. ఒక ప్రజా నాయకున్ని అన్యాయంగా చంపామంటూ తప్పు ను ఒప్పుకునారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## ముప్పై ఏళ్ళ స్త్రీ వాద పత్రిక 'భూమిక'





2008లోనో లేదా 2009లోనో కవయిత్రి శిలాలోలిత హైదరాబాద్ ఆకాశవాణిలో నేను పర్యవేక్షించే విభాగంలో రికార్డింగ్ కోసం వచ్చినప్పుడు తన ఇనిషియేటివ్ తో 'భూమిక' పత్రికకు చందా కట్టాను. అయితే, కొత్త సంచిక వచ్చిందో, పాత సంచిక చదివానో తెలీని రీతిలో ఆఫీస్ పనిలో కూరుకుపోయిన రోజులవి. అట్లని 'భూమిక' తెలియదని భావించకూడదు. (2006-07 ప్రాంతంలో అప్పటి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఒక యువ రచయిత్రి గురించి ఒక వ్యాసం రాస్తే ప్రచురించారు కూడా! హ్యాండీక్యాప్డ్ అయిన యువతి సామర్థ్యం గమనించి రాయాలనిపించి రాశా. అయితే కొద్ది నెలలకే ఆవిడ గతించడం విషాదం. ఆవిడ పేరు గుర్తుకు రావడం లేదు)

తెలుగు జర్నలిజపు ధోరణులు, వర్తమాన సాహిత్యపు వ్యవహారాలు జాగ్రత్తగా గమనిస్తున్న ఎవరికైనా 'భూమిక' పేరు తప్పక గుర్తుంటుంది! మూడున్నర దశాబ్దాలకు ముందు తెలుగు దినపత్రికల రంగంలోకి ఒకవైపు పెట్టుబడి, మరోవైపు టెక్నాలజీ, ఇంకోవైపు రాజకీయాలు పెద్ద స్థాయిలో ప్రవేశించడంతో క్రమపద్ధతిలో పంచాం గాలు, క్యాలెండర్లు, నవలలు ప్రచురించే ప్రచురణ కర్తలూబీ జిల్లాస్థాయి పత్రికలు, వివిధ వర్గాలకు సంబంధించిన వార, మాసపత్రికల ప్రచురణ సంస్థలు అదృశ్యమయ్యారు. కరోనా కబళించడంతో రాజకీయ పార్టీలతో నేరుగా సంబంధ బాంధవ్యాలున్న కేవలం నాలుగు పెద్ద తెలుగు పత్రికలే ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో మిగిలాయి!

ఈ నేపథ్యంలో స్త్రీల కోసం ప్రధానంగా స్త్రీలు నడిపే అందరి పత్రిక 'భూమిక' మూడు దశాబ్దాలుగా సాగడం గర్వం కల్గించే విషయం! చిన్న పత్రికే గాని 'భూమిక' సాధించిన విజయాలు గానీ, దాని ముందున్న బాధ్యతలు గానీ చిన్నవి కాదు!

నాకెందుకో మూడు దశాబ్దాలుగా ఢిల్లీ నుంచి పర్యావరణం, ఆరోగ్యం, అభివృద్ధి మొదలైన విషయాలతో ముడిపడిన నడుస్తున్న 'డౌవున్ టు ఎర్త్ ' ఆంగ్ల మాసపత్రిక గుర్తు కొస్తోంది.


'భూమిక'
మరిన్ని విషయాలతో, మరింత ప్రొఫెషనల్‌గా, మరింత మంది తోడ్పాటుతో,
మరింత జీవకళ సంతరించుకుని, మరింతగా తెలుగు వారిని జాగృతం చేయాలి!

- డా నాగసూరి వేణుగోపాల్ హైదరాబాద్ 12/4/2023
94407 32392

# బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్

### -నేడు ఆయన వర్ధంతి

బిందేశ్వరి ప్రసాద్ మండల్ భారతదేశ పార్లమెంటు సభ్యుడు, మాజీ బీహార్ ముఖ్యమంత్రి ,సంఘ సంస్కర్త. అతను రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ (మండల్ కమిషన్‌గా సుపరిచితం)కు చైర్మన్ గా వ్యవహరించాడు. అతను ఉత్తర బీహార్ లోణి సహర్సా లో అత్యంత ధనుకులైన యాదవ్ జమిందారీ (భూస్వాములు) కుటుంబం లో జన్మించాడు. కమిషన్ భారతదేశంలోని ప్రజలలో ఒక భాగాన్ని "అదర్ బేక్ వర్డ్ క్లాసెస్" (ఇతర వెనుకబడిన కులాలు) గా నివేదిక ప్రకారం నివేదించింది. భారతీయ రాజకీయాల్లో తక్కువగా ఉన్న, బలహీన వర్గాల కోసం పాలసీపై తీవ్రమైన చర్చ ప్రారంభమైంది. బి.పి. మండల్ ( బిందేశ్వరి ప్రసాద్ మండల్ ) బీహార్ లోని బనారస్ లోని ఒక యాదవ్ కుటుంబంలో 1918 ఆగస్టు 25న జన్మించాడు.. మాధేపురా జిల్లాలోని మోరో గ్రామంలో పెరిగాడు. మండేపురంలో మండల్ తన ప్రాథమిక విద్యని , దర్భాంగాలో ఉన్నత పాఠశాల విద్యని పూర్తి చేసాడు. 1930 లలో పాట్నా కాలేజీలో ఇంటర్మీడియేట్ పూర్తి చేసిండు. ఆ తరువాత పై చదువులకై అతను ప్రెసిడెన్సీ కళాశాల కలకత్తాలో చేరిండు. దురదృష్టవశాత్తు, ఇంట్లో కొన్ని అనివార్యమైన పరిస్థితుల కారణంగా, అతను తన చదువుని విడిచిపెట్టవలసి వచ్చింది.మండల్ తన 23 వయేటా జిల్లా కౌన్సిల్ కి ఎన్నికయ్యాడు. 1945-51 మధ్య కాలములో మాధేపుర డివిజన్ లో జీతం తీసుకోకుండానే జ్యూడీషియల్ మేజిస్ట్రేట్‌గా పని చేసాడు. అతని రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్ తో మొదలైంది. 1952 లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు.



అధికార పక్షములో ఉండి బీహార్ లోని బలహీనవర్గ కుర్మీలపై అగ్రవర్ణ రాజుపుత్రులు దాడి చేయడాన్ని నిరసించాడు. 1965 లో తన నియోజకవర్గంలో భాగంగా ఉన్న గ్రామమైన పామాలో మైనారిటీలు, దళితులపై పోలీసులు చేస్తున్న అత్యాచారాలపై మాట్లాడాలని కోరుకున్నప్పుడు అధికార పక్షములో ఉండి ఈ అంశంపై మాట్లాడకూడదని ముఖ్యమంత్రి ఆదేశిస్తే తన మనస్సాక్షిని చంపుకోలేక తను నమ్మిన విలువల కోసం ప్రతిపక్ష పాత్ర నిర్వహించడానికి సిద్ధమై సంయుక్త సోషలిస్ట్ పార్టీ (ఎస్.ఎస్.పి)లో చేరాడు. ఎస్.ఎస్.పి రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు ఛైర్మన్‌గా నియమించ బడ్డాడు. 1967లో జరిగిన ఎన్నికలలో ఎస్.ఎస్.పి అభ్యర్థుల ఎంపికపై ఆయన చేసిన కృషి, ఆయన ప్రచారం వల్ల 1962 లో కేవలం 7 సీట్లు కల ఆ పార్టీకి 1967 లో 69 సీట్లు వచ్చాయి. బీహార్లో మొట్టమొదటి కాంగ్రెస్ యేతర ప్రభుత్వం ఏర్పడింది. అతను పార్లమెంటు సభ్యుడు అయినప్పటికీ మంత్రివర్గంలో చేర్చారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసాడు. కానీ పార్టీలో, ప్రభుత్వములో కొన్ని విబేధాలు రావడముతో కాంగ్రెస్ పార్టీ బయటి నుండి మద్దతు ఇవ్వడంతో 1968 ఫిబ్రవరి 1 న అతను బీహార్ రాష్ట్ర రెండవ బీసీ ముఖ్యమంత్రిగా పదవీ భాధ్యతలు స్వీకరించాడు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకుంటూనే రాజీ పడకుండా రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ వేసి విచారణ చేయించాడు.

ఆ కమిషన్ నివేదికను బయలుపరచకుండా అప్పటి ప్రధాని ఇందిరాగాంధి స్వయంగా ఒత్తిడి తీసుకవచ్చింది. ప్రధానితో అతను మాట్లడడానికి నిరాకరించడముతో ప్రభుత్వముపై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గడంతో 30 రోజులకే మండల్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అతను తరచూ తన మంత్రులకు, "ఓట్లను సంపాదించడానికి కులపరమైన విజ్ఞప్తి సహించవచ్చు కానీ ప్రభుత్వాల నిర్ణయాలల్లో ఏ కులతత్వాన్ని సహించవద్దు" అని చెప్పే మండల్ తన ప్రభుత్వములో పరిపాలనలో ఎక్కడ కులతత్వాన్ని ప్రదర్శించకుండా పాలించాడు. 1967 మార్చి 5న అతను సోషిత్ దళ్ (అణగారిన ప్రజల పార్టీ ) ని స్థాపించాడు. 1967 నుండి 1970 వరకు లోక్‌సభ సభ్యునిగా ఉన్నాడు. 1972 లో శాసనసభకు తిరిగి ఎన్నికయ్యాడు. 1972 లో అప్పటి బీహార్ ముఖ్య మంత్రి పాండే మిథిలా యూనివర్సిటీ పేరుతో అందులో కింది ఉద్యోగి నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులం వారితో నింపాలనే ప్రయత్నాలని వ్యతిరేకించాడు. ఆ తర్వాత 1974 లో శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి జయప్రకాష్ నారాయణ నేతృత్వములో నడుస్తున్న అవినీతి వ్యతిరేక ఉద్యమములో పాల్గొన్నాడు. 1977 లో జనతా పార్టీ తరపున లోక్ సభకి ఎన్నికై 1979 వరకు కొనసాగాడు. ఎమర్జెన్సీ తర్వాత ఏర్పాటైన జనతా ప్రభుత్వం ఇందిరాగాంధీని డిబార్ చేయాలని అధికార పార్టీ సభ్యులు తెచ్చిన తీర్మానాన్ని మండల్ వ్యతిరేకించాడు. మండల్ తన రాజకీయ జీవితంలో సోషలిస్ట్ రాజకీయాల ఆలోచనపరుడిగా పని చేసాడు. 1978 డిసెంబరులో మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులు గల పౌర హక్కుల కమిషన్ వేసాడు దీనిని మండల్ చర్మన్ గా వ్యవహరించాడు. అతని కమిషన్ నివేదిక 1980 డిసెంబర్ 31 లో పూర్తయింది. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలలో ఇతర వెనుకబడిన తరగతుల (ఒ.బి.సి) అభ్యర్థులకు రిజర్వు సీట్లను ఒక నిష్పత్తి ప్రకారం కేటాయించాలని సిపారసు చేసాడు. కమిషన్ నివేదిక ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ పరిశీలనలోకి వచ్చింది. కానీ అమలు జరగలేదు. ఒక దశాబ్దం తరువాత ప్రధానమంత్రి విశ్వనాధ్ ప్రతాప్ సింగ్ ఈ సిఫార్సులను ఆమోదించాడు.

అతను 1982 ఏప్రిల్ 13 న మరణించాడు. అతని భార్య సీతా మండల్. వారికి ఐదుగురు కుమారులు ఉన్నారు. వారు రవీంద్రనాథ్ యాదవ్, సచీంద్రనాథ్ యాదవ్, మణీందర్ కుమార్ మండల్, గిరీంద్రనాథ్ మండల్, జ్యోతీంద్రనాథ్ యాదవ్. అతనికి రేనూ సింగ్, వీణా మండల్ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.భారత ప్రభుత్వం 2001లో అతని గౌరవార్థం ఒక పోస్టల్ స్టాంపును విడుదలచేసింది. 2007లో స్థాపించబడిన ఒక కళాశాలలు "బి.పి.మండల్ ఇంజనీరింగ్ కళాశాల" అని నామకరణం చేసారు.

# కల్తీకల్లు ఘటనకు మంత్రిదే బాధ్యత

## శ్రీనివాసగౌడ్ తక్షణం రాజీనామా చేయాలి: డికె అరుణ

**హైదరాబాద్,ఏప్రిల్12(ప్రజా మంటలు):** మహబూబ్ నగర్ కల్తీకల్లు ఘటనలకు బాధ్యత వహిస్తూ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాజీనామా చెయ్యాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ డిమాండ్ చేశారు. జిల్లాలో కల్తీకల్లు ఏరులై పారుతోందన్నారు.. కల్తీ కల్లును వెంటనే అరికట్టాలన్నారు. లేకపోతే శ్రీనివాస్ గౌడ్



తన పదవికి రాజీనామా చెయ్యాలన్నారు. 45 రోజులుగా కల్తీ కల్లు బారిన పడి జిల్లాలో ఇద్దరు మృత్యు వాతా పడితే మీడియాను, ప్రతిపక్షాలను ఆసుపత్రిలోకి అనుమతించకపోవడం దారుణమన్నారు. ఇవన్నీ చూస్తుంటే కల్తీకల్లు విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కల్తీకల్లు బారిన పడిన మృతుల కుటుంబాలకు ఏం సమాధానం చెబుతారని డీకే అరుణ ప్రశ్నించారు. కల్తీ కల్లు విషయంలో పూర్తి విచారణ జరిపి వెంటనే బాధితులను అరెస్ట్ చేయాలన్నారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించి.. చికిత్స పొందుతున్న వారిని ఆదుకోవాలని కోరారు. టీఎస్ పీఎస్ సీ పేపర్ లికేజీ కేసులో తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికే కేటీఆర్ రోజు బీజేపీపై విమర్శలు చేస్తున్నారన్నారు. సర్వీస్ కమిషన్ పేపర్ లిక్ కేసును పట్టించుకోరు కానీ.. టెన్త్ పేపర్ లిక్ కేసులో తమ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ను అరెస్ట్ చేశారని తెలిపారు.

## తెలంగాణ వనరులు

# గుజరాత్‌కు తరలించే కుట్ర

**విశాఖ స్టీల్‌కు గనుల లేకుండా బైలదిల్లా అప్పగింత**

**తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలు దెబ్బతీస్తున్న బిజెపి**

**మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పువ్వాడ,ఎంపిలు**

**హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజా మంటలు):** విశాఖ స్టీల్‌ప్లాంట్ వెనుక కుట్ర జరుగుతున్నదని మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం బైలదిల్లా గనులను అదానీ పరంచేస్తున్నదని విమర్శించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు క్యాపిటివ్ గనులు లేకుండా చేసి మూసివేస్తారని ఆరోపించారు. బైలదిల్లా నుంచి ఐరన్ ఓర్‌ను




ముంద్రాకు తరలించేందుకు కుట్ర పన్నారని చెప్పారు. అసెంబ్లీలోని బీఆర్ఎస్ శాసనసభా పక్ష కార్యాలయం లో ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, మాలోతు కవితతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటును విభజన చట్టంలో పొందుపరిచారని గుర్తుచేశారు. స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కేంద్రానికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశామన్నారు. ముడి ఇనుమును బయ్యారానికి కేటాయించకుండా గుజరాత్‌కు తరలిస్తున్నారని చెప్పారు. అదానీ కోసమే 1800 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముంద్రాకు ఐరన్ ఓర్ పంపిస్తున్నారని విమర్శించారు. బయ్యారంలో ఎప్పటికీ పరిశ్రమ ఏర్పాటు జరగకుండా కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. మౌలిక వసతుల్లో 50 శాతం ఖర్చుపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై మంత్రి కేటీఆర్ స్పష్టంగా చెప్పారని ఎంపీ మాలోతు కవిత అన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై పలుమార్లు సీఎం కేసీఆర్ ప్రధాని మోదీని కలిశారని చెప్పారు. అదానీకి లాభం చేకూర్చేలా కేంద్రం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థల బలోపేతం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని వెల్లడించారు. బయ్యారం ఉక్కు గురించి కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం లేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు అన్ని పార్టీలు కలిసిరావాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు ఒక్కరోజు కూడా సాగలేదన్నారు. మన ఖనిజాలను గుజరాత్‌కు తరలించే కుట్ర జరుగుతున్నదని విమర్శించారు.

# హైకోర్టులో మార్గదర్శికి చుక్కెదురు

## సిఐడి సోదాలను అడ్డుకునేలా ఆదేశాలు ఇవ్వలేమని వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్12(ప్రజా మంటలు):** మార్గదర్శికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. సీఐడీ సోదాలపై అడ్డుకునేలా తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని



బుధవారం హైకోర్టు మార్గదర్శికి తేల్చి చెప్పింది. అంతకు ముందు.. మార్గదర్శి తరపు న్యాయవాది సీఐడీ సోదాలు ఆపేలా ఆదేశాలు ఇవ్వాలంటూ జడ్జి ముందు మెన్షన్ చేశారు . అయితే.. దీనిని ఏపీ ప్రభుత్వ లాయర్ గోవిందరెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. ఎలాంటి పిటిషన్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా బెంచ్ ముందు మెన్షన్ చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఇలాంటి వారివల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని కోర్టుకు ఆయన విన్నవించారు. దీంతో.. మార్గదర్శిలో సీఐడీ సోదాలు అడ్డుకోవాలని ఆదేశాలు ఇవ్వలేమని తెలంగాణ హైకోర్టు మార్గదర్శికి స్పష్టం చేసింది.

# నల్లగొండ జిల్లాలో విషాద ఘటన

## నీటి ట్యాంకులో పడి మహిళా కూలీల మృతి

**నల్లగొండ,ఏప్రిల్12(ప్రజా మంటలు):** ఇద్దరు మహిళా కూలీలు నీటిపారుదల ట్యాంకులో మునిగి చనిపోయిన విషాద సంఘటన నల్లగొండ జిల్లాలోని ధోనిపాముల గ్రామంలో చోటు చేసుకుంది. ధోనిపాముల గ్రామం సమీపంలో ఉపాధి హామీ పథకంలో ఇద్దరు మహిళా కూలీలు నీటిపారుదల ట్యాంకులో మునిగి చనిపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం సమయంలో మహిళలు తమ పని స్థలం నుండి తిరిగి వస్తుండగా చేతులు, కాళ్ళు కడుక్కోవడానికి నీటిపారుదల ట్యాంక్‌లోకి దిగారు. అయితే లోతు తెలియక ఇద్దరూ నీటిలోకి జారిపోయారు. వారిని కాపాడేందుకు ఇతర మహిళా కార్మికులు ప్రయత్నించినప్పటికీ వారిని కాపాడలేకపోయారు.

మృతులు చిలుక రామలింగమ్మ(60), సూర లకశమ్మ(62)గా గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చౌటుప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరు కూలీలు కళ్లముందే చనిపోవడంతో తోటి వారు ఆవేదనకు గురయ్యారు. రెండు కుటుంబాలు ఆదదిక్కును కోల్పోవడంతో ప్రభుత్వం తమను ఆదుకోవాలని కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు.

# స్వాతంత్ర్యానంతరం కూడా కొనసాగుతున్న భూస్వామ్య వ్యవస్థ

(నిన్నటి సంచిక తరువాయి)

### 27. భారత స్వాతంత్ర్య చట్టం, 1947

ఈ చట్టాన్ని లార్డ్‌మౌంట్‌బాటన్ ప్రణాళిక అని కూడా అంటారు. మౌంట్ బాటన్ ప్రణాళిక భారతదేశ విభజనకు ఆధారం అని చెప్పవచ్చు. ఈ ప్రణాళిక ప్రకారం బ్రిటిషు పార్లమెంట్ భారత స్వాతంత్ర చట్టాన్ని 1947 జులై 5, ఆమోదించింది. ఇది 1947 జులై 18న బ్రిటీషు రాజరికం ఆమోదాన్ని పొందింది. ఈ చట్టం 1947 ఆగష్టు 15 నుంచి అమలులోకి వచ్చింది. భారత స్వాతంత్ర్య చట్టాన్ని పురస్కరించుకొని, ఇండియా, పాకిస్థాన్ అనే రెండు స్వతంత్ర దేశాలు అవతరించాయి. భారత రాజ్యాంగం సుదీర్ఘమైనది. భారత రాజ్యాంగంలో శాసన నిర్మాణ, పరిపాలన, ఆర్థిక సంబంధాలు కేంద్ర, రాష్ట్రాల మధ్య ఎలా ఉండాలో, ఆ నిబంధనలను విస్తృతంగా వివరించారు.

### 28. భారత రాజ్యాంగం రూపకల్పన

1948, జనవరి నెలలో రాజ్యాంగం తొలి ముసాయిదా ప్రతి (చిత్తు ప్రతి) విడుదల అయింది. ఆ చిత్తు ముసాయిదాకు వివిధ వర్గాల నుండి, ప్రజల నుండి 7,635 సవరణలు వచ్చాయి. వాటిలో 2,473 సవరణలపై ఉప సంఘం చర్చించింది. 26-11-1949న నూతన రాజ్యాంగాన్ని, రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. తొలి రాజ్యాంగ ప్రతిపై 24-1-1950 తేదీన 284 మంది రాజ్యాంగ పరిషత్ సభ్యులు సంతకాలు చేశారు. అలా నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం. 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అదే గణతంత్ర దినం అనే రిపబ్లిక్‌డే.

### 29. రాజ్యాంగంలోని షెడ్యూళ్ళ ప్రత్యేకత

రాజ్యాంగంలో చేర్చిన షెడ్యూళ్ళు కూడా ప్రత్యేకంగా ఆర్టికల్స్ వంటివే. రాజ్యాంగ రచనా కాలంలో చేర్చిన 8 షెడ్యూళ్ళు ప్రస్తుతం 12 అయ్యాయి. ఆర్టికల్ 14, 15, 16ల కోసం ప్రత్యేకంగా మరొక షెడ్యూల్‌ను చేర్చాల్సిన అవసరం ఉంటుంది. తద్వారా న్యాయస్థానాల పరిధినుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక చట్టాలు, సౌకర్యాలు, వారి ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు అమలులోకి తెచ్చుకునే విధివిధానాలు, రిజర్వేషన్లు, ప్రత్యేక సబ్‌ప్లాన్‌లు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కాలేజీలు, ప్రత్యేక విశ్వవిద్యాలయాలు, ప్రత్యేక పరిశ్రమలు, విద్య, ఉద్యోగ రంగాల రిజర్వేషన్లు, ప్రమోషన్లు, వాటి గురించిన విచారణ చేసే అధికారాలను న్యాయస్థానాల పరిధి నుండి మినహాయిస్తారు.

### 30. స్వాతంత్ర్యానంతరం కూడా కొనసాగుతున్న భూస్వామ్య వ్యవస్థ

స్వాతంత్ర్యానంతరం కూడా భూస్వామ్య వ్యవస్థ కొనసాగుతున్నదని కొందరు వామపక్షవాదులు సిద్ధాంతీకరిస్తుంటారు. వారు అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ అని పేర్కొంటారు. 1947లో బ్రిటిష్ పాలకులు వెళ్లిపోయారు. అలా కేంద్రంలో భారతీయులు వచ్చారు. రాష్ట్రాలలో భారతీయులు వచ్చారు. జిల్లాల్లో కూడా కలెక్టర్ వంటి వ్యవస్థ ద్వారా అధికారాలు మార్చబడ్డాయి. కానీ గ్రామీణ ప్రాంతాల్లో భూమిపై పన్నులకోసం అధికారులకు అప్పగించబడిన భూములు అధికారాలు వారి నుండి తొలగించబడ లేదు. ఒక తాసిల్దార్ తన పరిధిలోని ప్రభుత్వ భూమిని తన ఆస్తిగా మార్చుకోలేడు కానీ గ్రామాల్లో గ్రామీణ అధికారులకు వ్యక్తిగత ఆస్తిగా మారిపోయింది. తద్వారా ఆ సామాజిక వర్గం స్వతంత్ర ఫలాలను అభివృద్ధిని అందుకుంటున్నాయి.

### 31. నైజాం రాజ్యం ప్రాతినిధ్యంలేని భారత రాజ్యాంగ రచన

భారత రాజ్యాంగ రచనలో నైజాం రాజ్యం ప్రాతినిధ్యం లేదు. అనేక సంస్థానాల నుండి ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ నైజాం రాజ్యానికి రాజ్యాంగ నిర్మాణంలో లేకపోవడం చారిత్రక వాస్తవం. నైజాం స్టేట్ భారత యూనియన్‌లో 17 సెప్టెంబర్ 1948లో విలీనమైనప్పటికీ రాజ్యాంగ పరిషత్‌లో జనాభా, రాజ్య విస్తీర్ణాన్ని అనుసరించి 18 మందిని, కనీసం 8



మందిని రాజ్యాంగసభకు కో-ఆప్ట్ చేసుకోవాల్సి ఉండింది. అలా జరగలేదు. రాజ్యాంగ పరిషత్‌లో నైజాం రాజ్యంలోని కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాలనుండి రాజ్యాంగ పరిషత్ సభ్యులను చేర్చుకుని ఉంటే రాజ్యాంగంలో మరికొన్ని అంశాలు అదనంగా చేరి ఉండేవి. నైజాం రాజ్యం నుంచి భారత రాజ్యాంగ నిర్మాణంలోకి తీసుకొని ఉంటే నైజాం రాజ్యానికి కాశ్మీర్‌కు వర్తింపజేసిన 370, 371 ఆర్టికల్స్‌ను నైజాం రాజ్యానికి కూడా వర్తింపజేసి, ఇతర ప్రాంతాల వలసలకు అడ్డుకట్ట వేసి ఉండేవారు. వయోజన ఓటు హక్కు, సార్వత్రిక ఓటు హక్కు లేకుండా ఎన్నికైన ప్రతినిధులు భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. వన్ మ్యాన్ వన్ వ్యాల్యూ, వన్ ఓటు అనే సార్వత్రిక ప్రయోజన ఓటు హక్కుతో 1952లో ఏర్పడిన పార్లమెంటు ఈ రాజ్యాంగాన్ని ఆమోదించే చర్చలు చేయలేదు. ఆ చర్చ ప్రవేశపెట్టబడలేదు అని తమిళనాడు బీసీ కమిషన్ ఆనాటి ఛైర్మన్ జస్టిస్ ఎం.ఎస్. జనార్ధనం తన బీసీ కమిషన్ నివేదికలో పేర్కొన్నారు. 1952లో పార్లమెంటులో రాజ్యాంగం ఆమోదిస్తూ చర్చ జరిగి ఉంటే మహిళలకు, బీసీలకు చట్టసభల్లో ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో, న్యాయ వ్యవస్థలో దామాషా మేరకు ప్రాతినిధ్యం, రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధం చేసి ఉండేవారు అని ఆ మాటను అర్థం చేసుకోవచ్చు.

### 32. అన్ని రంగాల్లో ప్రాదేశిక నియోజకవర్గాల ప్రాతినిధ్యం ఆవశ్యకత

చట్ట సభలకు ప్రాదేశిక నియోజకవర్గాల ద్వారా ప్రతినిధులున్నారు. పరిపాలనా యంత్రాంగంలో కూడా ఐఏఎస్ మొదలుకొని నాన్ గెజెటెడ్ అధికారి దాకా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ప్రాదేశిక నియోజకవర్గాల ప్రకారం ఉద్యోగులు, అధికారులు ఎన్నికయ్యే వ్యవస్థను అమలు జరుపుకోవాలి. న్యాయ వ్యవస్థలో కూడా ప్రాదేశిక నియోజకవర్గాలవారీగా 'ఇండియన్ జుడిషయల్ సర్వీస్' వంటి పరీక్షల ద్వారా హైకోర్టు, సుప్రీంకోర్టు, న్యాయమూర్తుల ఎంపిక జరగాలి. అలాగే ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా పారిశ్రామికీకరణ, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. పరిపాలనా అధికారం యంత్రాంగంతో నియామకాలు, న్యాయవ్యవస్థలో నియామకాలు, ప్రాదేశిక నియోజకవర్గాలవారీగా జరగడం అవసరం. నీట్ పరీక్షవలె అఖిలభారత స్థాయిలో పరీక్షలు నిర్వహించి, స్థానికత ఆధారంగా నియామకాలు, ఎంపిక చేయడం అవసరం. అప్పుడే పూర్తిస్థాయిలో అన్ని ప్రాంతాలకు, అన్ని సామాజిక వర్గాలకు ప్రజాస్వామ్యంలో ప్రాతినిధ్యం లభిస్తుంది. అప్పటిదాకా రాజకీయ రంగంలో సమాన అవకాశాలు మాత్రమే ఉండి మూడింట ఒకటవ వంతు ప్రజాస్వామ్యం కొనసాగుతుంది. మిగతా పరిపాలనా వ్యవస్థ, న్యాయ వ్యవస్థ అనే రెండు మూల స్థంబాల్లో అన్యాయం, అసమానతలు కొనసాగుతూనే ఉంటాయి.

### 33. రాజ్యాంగంలో సోషలిజం, లౌకికవాదం, ప్రజాస్వామ్యం

సోషలిజం, లౌకికవాదం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి మూలస్తంభాలుగా ఉన్నాయి. ఈ మూడు అంశాలు అనేక ఆర్టికల్స్ రూపంలో పడుగుపేకలుగా రాజ్యాంగంలో అల్లుకుని పోయాయి. రాజ్యాంగం పార్ట్ 4లోగల ఆదేశిక సూత్రాలలో సోషలిజపు భావనలు అంతర్లీనమై ఉన్నాయి. ఈ 4వ భాగం ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్యా సాంస్కృతిక నైతికపరమైన హక్కులను ప్రజలకు ప్రసాదిస్తున్నది. 3వ భాగం ప్రాణానికి, స్వేచ్ఛకు, భావప్రకటనా స్వేచ్ఛకు, వాక్స్వా తంత్ర్యానికి, మత స్వేచ్ఛకు హక్కులను కల్పిస్తున్నది. వీటిని ప్రాథమిక హక్కులు, పౌర హక్కులంటున్నారు.

(ఇంకా ఉంది)



- బి ఎస్ రాములు
బీసీ కమిషన్ మాజీ చైర్మన్
8331966987

# తెలంగాణను సస్యశ్యామలం చేసిన కెసిఆర్

**సాగునీటి రంగానికి పెద్దపీట వేసిన సిఎం**

**సిరిసిల్ల పర్యటనలో మంత్రి నిరంజన్ రెడ్డి**

**రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్12(ప్రజా మంటలు):** సమైక్య రాష్ట్రంలో సాగునీటి కోసం అనేక కష్టాలు పడ్డాం.. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. సాగునీటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ కాలేజీని శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రులు నిరంజన్ రెడ్డి, కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి నిరంజన్ రెడ్డి ప్రసంగించారు.

నేటి తరానికి మార్గదర్శకత్వం, రేపటి తరానికి నాయకత్వం వహించే దక్షత ఉన్న నాయకుడు కేటీఆర్ అని నిరంజన్ రెడ్డి ప్రశంసించారు. ఆధునిక వసతులు, సాంకేతికత పద్దతులతో కూడిన వ్యవసాయ కళాశాల రావడం స్థానిక విద్యార్థుల అదృష్టం అని పేర్కొన్నారు. సిరిసిల్ల భవిష్యత్‌కు నెలవుగా మారిందననారు. ఊబికి వచ్చిన భూగర్భ జలాలలో రాజన్న సిరిసిల్ల రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు.

దేశంలో 700 లోపే వ్యవసాయ కాలేజీలు ఉన్నాయి. ఇందులో 73 ప్రభుత్వ వ్యవసాయ కాలేజీలు కాగా, మిగతావన్నీ ప్రయివేటు కాలేజీలు అని తెలిపారు. దేశంలో సరిపడా వ్యవసాయ కాలేజీలు లేవన్నారు. వ్యవసాయ రంగంపై కేసీఆర్ రూ. 4 లక్షల 50 వేల




కోట్లు ఖర్చు చేశారని గుర్తు చేశారు. వ్యవసాయ రంగంలో తెలంగాణ కొత్త విప్లవాన్ని సృష్టించిందన్నారు. దేశంలో మొత్తం 95 లక్షల ఎకరాల్లో వరి సాగు అయితే.. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే 56 లక్షల ఎకరాలకు పైగా వరి సాగు అవుతుందన్నారు. జరిగిన పనిని? జరుగుతున్న పనిని మెచ్చుకుంటూ జరగాల్సిన పనిపై సూచనలు చేయాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉందని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై ఛాటింగ్ బాంబ్

**వాట్సప్ చాట్ ఇదేనంటూ పలు స్క్రీన్ షాట్స్ విడుదల**

**న్యూఢిల్లీ,ఏప్రిల్12(ప్రజా మంటలు):** మనీలాండరింగ్, చీటింగ్ కేసులో ఢిల్లీ జైలులో ఉన్న సుఖేష్ చంద్రశేఖర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బాంబ్ పేల్చారు. ఢిల్లీ మండోలి జైల్లో ఉన్న సుఖేష్ ఈసారి చాటింగ్ బాంబ్ పేల్చాడు. ఎమ్మెల్సీ కవితతో తాను చేసిన వాట్సప్ చాట్ ఇదేనంటూ పలు స్క్రీన్ షాట్స్ విడుదల చేశాడు తెలుగు రాని సుఖేశ్ అక్కడక్కడా తెలుగు పదాలతో చాట్ చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. అక్కా అంటూ పలుమార్లు చాట్‌లో సంభోధించాడు. డబ్బు డెలివరీ చేశానంటూ వాట్సప్ చాట్‌లో పేర్కొన్నాడు సుఖేశ్. స్పోకెన్ టూ మనీష్ అని రిప్లై కూడా ఇచ్చాడు. గతంలో ఢిల్లీ సీఎం కేజీవ్రాల్‌కు రాసిన లేఖలో సంచలన విషయాలు వెల్లడించాడు. కేజీవ్రాల్, ఢిల్లీ మాజీ మంత్రి సత్యేంద్రజైన్ ఆదేశాలపై హైదరాబాద్ బీఆర్ఎస్ ఆఫీస్‌లో రూ.15 కోట్ల డబ్బులు ఎమ్మెల్సీ కారులో ముట్టజెప్పినట్టు ఆరోపించాడు. అరుణ్ రామచంద్ర పిళ్ళై ద్వారా డబ్బులు అందచేసినట్టు లేఖలో పేర్కొన్నారు.




మనీలాండరింగ్ కేసులో మండోలి జైలులో ఉన్నాడు సుఖేశ్ చంద్రశేఖర్. రూ. 200 కోట్ల మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన సుఖేశ్ ఆప్ నేతలపై సంచలన ఆరోపణలు చేశాడు. సీఎం కేజీవ్రాల్‌కు వందల కోట్ల ముట్టజెప్పినట్టు ఆరోపించాడు. ఏప్రిల్ 12వ తేదీ ఈ మేరకు వాట్సాప్ చాటింగ్ వివరాలు అంటూ 20 పేజీల లేఖను.. తన లాయర్ ద్వారా విడుదల చేశారు సుఖేష్. ఢిల్లీ సీఎం కేజీవ్రాల్, సత్యేంద్రజైన్ ఆదేశాల మేరకు హైదరాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో 15 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తన లేఖలో స్పష్టం చేశాడు.

ఎమ్మెల్సీ కవిత పేరును.. తన ఫోన్ నెంబర్ లో కవిత అక్క టీఆర్ఎస్ పేరుతో సేవ్ చేసుకున్నాడు. కవితతో చాటింగ్ చేసినట్లు చెబుతున్న ఆరు పేజీల చాట్ వివరాలను వెల్లడించాడు. అక్కా.. అక్కా అంటూ పరుమార్లు తెలుగులోనూ చాట్ చేయటం విశేషం. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో చాట్ చేసిన వివరాలతో పాటు.. ఎవరి ఆదేశాలతో డబ్బులు.. ఎక్కడ.. ఎప్పుడు అప్పగించింది వివరంగా రాస్తూ.. దీనిపై విచారణ చేయాలంటూ లేఖను చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, కేంద్ర హోం మంత్రికి, ఢిల్లీ లెఫ్ట్ నెంట్ గవర్నర్ కు.. సీబీఐ డైరెక్టర్ కు, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి పంపించారు. వాట్సాప్ చాట్ లో కోడ్ భాష వివరాలను కూడా లేఖలో స్పష్టం చేశారు. ఏకే అంటే అరవింద్ కేజీవ్రాల్ అని.. ఎస్ జే అంటే సత్యేంద్రజైన్ అని.. మనీష్ అంటే మనీష్ సిసోడియా అని.. అరుణ్ అంటే అరుణ్ పిళ్ళై అని.. జేహెచ్ అంటే జూబ్లీహిల్స్ అని.. ఆఫీస్ అంటే పార్టీ హెడ్ క్వార్టర్ ఆఫ్ ద టీఆర్ఎస్ అని.. ప్యాకేజీ అంటే 15 కోట్ల రూపాయలు అని వివరించాడు. బ్రో అంటే సత్యేంద్రజైన్ అని.. 15కేజీ నెయ్యి అంటే 15 కోట్ల రూపాయల డబ్బు అని.. 25 కేజీ నెయ్యి అంటే 25 కోట్ల రూపాయలు అని.. సిస్టర్ అంటే కె.కవిత అని.. ఏకే భాయ్ అంటే అరవింద్ కేజీవ్రాల్ అని కోడ్ భాష వివరాలను సుఖేష్ రివీల్ చేశాడు..సుఖేష్ చాటింగ్ పై బీఆర్ఎస్ పార్టీలో చర్చనీయాంశం కాగా.. సుఖేష్ కు తెలుగు వచ్చా అనే డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. కవిత బ్రో అని సంబోధిస్తే.. కవిత అక్కా అంటూ తెలుగు సుఖేష్ మాట్లాడటం విశేషం.. రూ. 200 కోట్ల మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన సుఖేశ్ ప్రస్తుతం ఢిల్లీ జైలులో ఉన్నాడు. ఆప్ నేతలపై కొన్నాళ్లుగా సంచలన ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. ఎమ్మెల్సీ కవితకు డబ్బులు ఇచ్చినట్లు గతంలోనే ప్రకటించాడు. ఇప్పుడు వాట్సాప్ చాట్ రిలీజ్ చేయటంతోపాటు.. దీనిపై విచారణ చేయాలని సీబీఐ, సుప్రీంకోర్టు జడ్జి, గవర్నర్, కేంద్ర హోం మంత్రికి లేఖలు రాయటం సంచలనంగా మారింది.

# కెసిఆర్ ఆశీస్సులతో జిల్లాలో వ్యవసాయ విస్తరణ

**కాళేశ్వరంతో అనేక ప్రాజెక్టులకు జలకళ**

**కళ్లుండీ కాళేశ్వరం చూడలేని వారి విమర్శలు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో మంత్రి కెటిఆర్**

**రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్12(ప్రజా మంటలు):** సీఎం కేసీఆర్ ఆశీస్సులతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా వ్యవసాయ విస్తరణ జరిగిందని మంత్రి కెటిఆర్ తెలిపారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో వచ్చేటప్పుడు వరుసగా కొండ పోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్, మిడ్ మానేరు జలశయాలు చూస్తూ వచ్చాము. ఆ రిజర్వాయర్లన్నీ నీటితో కళకళలాడుతున్నాయి. కళ్లు ఉండి చూడలేని వారు.. కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి నీరు వచ్చిందా? అని నటిస్తూ మాట్లాడుతున్నారు. తెలంగాణ రాక ముందు ఒక్క రిజర్వాయర్ లేదు. ఈ రిజర్వాయర్‌ల కింద లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని కేటీఆర్ తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో, నాటి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రోద్బలంతో, ప్రస్తుతం వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయ కాలేజీని ఏర్పాటు చేసుకుని ఇవాళ ప్రారంభించుకున్నాం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ కళాశాలలోని వసతులను సద్వినియోగం చేసుకుంటే దేశానికే గర్వకారణంగా నిలిచే శాస్త్రవేత్తలు, అగ్రానమిస్ట్‌లు తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, వసతులను సద్వినియోగం చేసుకుంటే.. మన వ్యవసాయ రంగం దేశానికి దిక్సూచిగా మారుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ కాలేజీని శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రులు నిరంజన్ రెడ్డి, కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు. కేసీఆర్‌కు రైతులు కొత్త నిర్వచనం చెబుతున్నారని మంత్రి తెలిపారు. కే అంటే కాల్వలు, సీ అంటే చెరువులు, ఆర్ అంటే రిజర్వాయర్లు అని రైతులు అనుకుంటున్నారు. రైతు బంధు ఇస్తున్న కేసీఆర్‌ను రైతులు తమ గుండెల్లో నిక్షిప్తం చేసుకున్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని సీఎం కేసీఆర్ నేడు పండుగగా చేశారు అని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు సృష్టించే పారిశ్రామిక వేత్తలుగా, ఎంటర్ ప్రెన్యూర్స్‌గా ఎదగాలన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసుకున్న అగ్రి హబ్ శాటిలైట్ క్యాంపస్ ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలి. వ్యవసాయ కళాశాలను పీజీ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని కేటీఆర్ కోరారు.

# పూర్తియిన టెన్త్ ఎగ్జామ్స్

## నేటి నుంచి మూల్యాంకనం

**హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజా మంటలు) :** పేపర్ లీకేజీ ఆరోపణల నడుమ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు మంగళవారం పూర్తయ్యాయి. గురువారం నుంచి పరీక్షా పత్రాల వాల్యువేషన్ జరగనుంది. బుధ, గురువారాల్లో వృత్తి విద్యా కోర్సుల పరీక్షలు జరుగుతన్నాయి. ఈ ఏడాది 6 పేపర్లకే ఈ పరీక్షలు నిర్వహించడంతో త్వరగా పూర్తయ్యాయి. పేపర్ లీకేజీ అంశం రాజకీయంగా సంచలనం కలిగించింది.

మొదటి రోజు తాండూరులో తెలుగు పేపర్ లీకైంది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ఇందుకు కారణమైన ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించింది. రెండో రోజు వరంగల్‌లో హిందీ పేపర్ లీకు కావడం, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్టు చేయడం సంచలనం సృష్టించింది. ఈ నెల 13వ తేదీ నుంచి జవాబు పత్రాల స్పాట్ వాల్యుయేషన్ ప్రారంభం కానుంది.

# లయన్స్ సీనియర్ సభ్యులు మర్యాల అశోక్ జన్మదినం

**చలివేంద్రం ప్రారంబించిన గవర్నర్ కన్న**

**జనగామ ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** ప్రతి సంవత్సరం లాగానే ఎండలు విపరీతంగా ఉన్నందున ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత 23 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ సీనియర్ సభ్యులు మర్యాల అశోక్ జన్మదినం రోజు




వారే స్వయంగా చలివేంద్రాన్ని జనగామలో బుధవారం ఏర్పాటు చేశారు. జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని అనంత లక్ష్మి చిట్ ఫండ్, ఆర్యవైశ్య సంఘం సంయుక్తంగా రఘు ట్రేడర్స్ సౌజన్యంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కూతటి ఉప్పలయ్య, డీజీ లైజన్ ఆఫీసర్ కృష్ణ జీవన్ బజాజ్, రీజియన్ చైర్మన్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, పజ్జురు గోపయ్య, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, పూర్వ రీజియన్ చైర్మన్ ఎడమ సంజీవ రెడ్డి, పూర్వ అధ్యక్షుడు జైన రమేష్, తీరుపల్లి కృష్ణా రెడ్డి, సముద్రాల సందీప్, ఆర్యవైశ్య జనగామ జిల్లా అధ్యక్షుడు మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, మర్యాల సందీప్, చంద్రగిరి ప్రసాద్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జనగామ గుండ్ల గడ్డ ప్రాంతానికి చెందిన భోగ సిద్దమ్మ జ్ఞాపకార్థం కుమారుడు బోగ పాండు స్నేహితులు ఉపేందర్ వెంకటేష్ స్థానిక జనగామ రైల్వే స్టేషన్ దగ్గర అన్నదానం. పాల్గొన్న జనగామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు, ఫౌండేషన్ ప్రతినిధులు కోయ్యడ రవి, సల్ల మహేష్, బింగి నరసింహులు, కొత్తపల్లి సుధాకర్.

## నగదు బదిలీ ద్వారా
# గొర్రెల పంపిణీ చేయాలి

**స్టేషన్ ఘనపూర్ ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేయాలని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కి జిఎంపిఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పాల్గొన్న సంఘం జిల్లా అధ్యక్ష,



కార్యదర్శులు మోటే దేవేందర్, సాదం రమేష్ లు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండా వెంకటయ్య, మేకల మల్లేష్, ఎక్కాల రాజబీరయ్య, జపర్ గడ్ మండల కార్యదర్శి గొలుసుల కుమారస్వామి, జిల్లా కమీటి సభ్యులు బొల్ల రాజ్ కుమార్, చిల్పూర్ మండల అధ్యక్షులు బుయ్య రాజశేఖర్, కార్యదర్శి ఆవుల ప్రభాకర్, రఘునాథ్ పల్లి మండల కార్యదర్శి గద్ద రాజు, చిల్పూర్ మండల ఉపాధ్యక్షులు ఆపారదాపు రాజు.

## కనీస మద్దతు ధర రూ. 2060 కై వినతి పత్రం

**జనగామ ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** జనగామ వ్యవసాయ కొత్త మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, మార్కెట్‌లో ప్రైవేటు వ్యాపారస్తులు ప్రభుత్వం ప్రకటించిన కనీసం మద్దతు ధర 2060 రూపాయలకు కొనుగోలు




చేయాలని జనగామ మార్కెట్ సెక్రటరీ జీవన్ కుమార్‌కు వినతి పత్రం అందజేత. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మోకు కనక రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్, రైతు సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులకు ఉర్సు కుమార్ మంగ బీరయ్య జనగామ రూరల్ మండలం నాయకులు రామచొక్క%శీ% కర్రె సిద్ధి మల్లయ్య, కర్రె బీరయ్య, హమాలి సంఘం నాయకులు రాజు పాల్గొన్నారు.

# పూలే, అంబేద్కర్ ఆశయాల సాధనే మా లక్ష్యం

- **ఇళ్ల పోరాట కేంద్రానికి పూలే, అంబేద్కర్ నగర్ పేరు నామకారణం**

**కోరుట్ల ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** పట్టణం లోని వాగు ప్రాంతములోని జంబి గద్దె సంగెం రోడ్డు పక్కన సర్వే నంబర్ 922, 923 లోని 47 ఎకరాలు భూమిపైన పేద ప్రజలకు ఇళ్ల స్థలం ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 3వ రోజున ఇళ్ల పోరాటం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ భూ పోరాటం కేంద్రానికి పులే అంబేద్కర్ నగర్ గా పేరును ప్రతిపాదన చేయగా వందల మంది గుడిసె వాసులు హర్షధ్వనులతో ఏకగ్రీవంగా ఆమోదించారు. గుడిసె వేసుకున్న వాసులపైన పోలీసులు రెవిన్యూ సిబ్బంది గుడిసెను తగలబెట్టడం, దౌర్జన్యం చేయడం జరిగింది. గుడిసె వాసులు ఎవరికి భయప డకుండా మొక్కవోని దీక్షతో సిపిఎం నాయకత్వంలో అదే స్థలంలో గుడిసెలు వేయడం జరిగింది. సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ జి. తిరుపతి నాయక్ మాట్లాడుతూ.... దళిత, గిరిజన, బలహీన వర్గాల, మైనార్టీ ప్రజలు గుడిసె వేసుకుంటే రెవిన్యూ సిబ్బంది పోలీస్ డిపార్ట్మెంట్ ఆ గుడిసెను తగలపెట్టడం తీవ్రంగా ఖండించారు, గుడిసెలు సాధించేంతవరకు సిపిఎం పేదలందరికీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు కోరుట్ల భూ పోరాటనికి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత,గిరిజన సంఘాలు సంస్థలు,మేధావులు కోరుట్ల భూ పోరాటానికి



సంఘీభావం తెలియజేయాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఇందూరి సులోచన, సీఐటీయూ కమిటీ జిల్లా సభ్యులు ముడుగం రాజలింగు, ఎస్. వీరేశం, సిపిఎం కోరుట్ల డివిజన్ నాయకులు గుమ్మడి రమేష్, గుడిసెవాసుల నాయకులు ఉమా, హేమలత, మమత, నాగరాణి, రెహనా బేగం, రజియా, తదితరులు పాల్గొన్నారు.

# కొమిరెడ్డి రాములు సేవలు చిరస్మరనీయం

- **జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి**

**జగిత్యాల / మెట్ పెల్లి ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా, ఎమ్మెల్యే గా కోమిరెడ్డి రాములు మెట్ పెల్లి ప్రాంతానికి, కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు చీరస్మరనీయమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి కొనియాడారు. మెట్ పెల్లి పట్టణంలోని కోమిరెడ్డి రాములు నివాసంలో అయన కుటుంబ సభ్యులను ఓదార్చి, కోమిరెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం అయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. దశబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన సీనియర్ నేత కోమిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆమె వెంట మాజీ కౌన్సిలర్ లు తాటిపర్తి దేవేందర్ రెడ్డి, పుప్పాల అశోక్, మెట్ పెల్లి ప్రాంత కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ఇటీవల కాలంలో మరణించగా ఈ రోజు వారి నివాసంలో వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి. జగిత్యాల మాజీ



కౌన్సిలర్ పుప్పాల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మాజీ సిరిపూర్ సర్పంచ్ బాపు రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, శ్రీదర్, ఎన్ఎస్యూఐ జిల్లా నాయకులు విజయ్ తదితరులున్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** మండలంలోని వర్షకొండ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారితో శ్రీదేవి, భూదేవి ల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. తరువాత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట విద్యాసాగర్ రావు, కల్వకుంట్ల సంజయ్, సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం, ఉప సర్పంచ్ మంగలి పెల్లి లక్ష్మణ్, ఎంపీటీసీ పోనుకంటి చిన్న వెంకటి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు దోమకొండ చిన్న రాజన్న, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, జోగ ధనుంజయ్, చిన్నయ్య, నర్సయ్య, అర్చకులు మాధవాచార్యులు, చక్రపాణి, ప్రవీణ్ శర్మ, మోహన్ శర్మ,అన్వేష చారి, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.





# 16 న సి.పి.ఎస్. కాంస్టిట్యూషనల్ మార్చ్

**హనుమకొండ ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** తెలంగాణా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉమ్మడి జిల్లాల సి.పి.ఎస్. ఉద్యోగుల ఆధ్వర్యం లో 16న కాంస్టిట్యూషనల్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు, దీనిని విజయవంతం చేయాలని, ఉమ్మడి జిల్లా టిఎస్ సిపిఎస్ ఈయూ డిపార్ట్మెంట్ ఫోరం కన్వీనర్ దొడ్డి పాటి హరికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓల్డ్ పెన్షన్ సాదనే లక్ష్యంగా బైక్ ర్యాలీ, పాద యాత్ర ఉంటుందని తెలిపారు. పాత పెన్షన్ ప్రతి ఉద్యోగికి రాజ్యాంగం కల్పించిన హక్కని ఓ.పి.ఎస్. సాధనకోసం ప్రతి సి.పి.ఎస్ ఉద్యోగి ఈ 'ర్యాలీలో పెద్దయెత్తున పాల్గొనాల్సిన అవసరం ఉందని, సి.పి.ఎస్. మిత్రుల తో పాటు అన్ని సంఘాల మద్దతు కోరడంజరుగుతుందని, ఈ కాంస్టిట్యూషనల్ మార్చ్ 16 న ఎం.జి.ఎం జంక్షన్ నుండి ఉ.8.00 గంటలకు ప్రారంభమై హన్మకొండ ఏకశిల పార్క్ వరకు బైక్ ర్యాలీగా చేరుకొని, అక్కడి నుండి ఉదయం 8:30 లకు పాదయాత్ర గా వరంగల్ కలెక్టరేట్, హన్మకొండ కలెక్టరేట్ వరకు వెళ్లి కలెక్టర్ లకు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ ఈయూ జిల్లా అధ్యక్షులు కందుల జీవన్, జనరల్ సెక్రెటరీ కొండ శ్రీనివాస్ షేక్



అఫ్జల్ మునిసిపల్ జాక్ అధ్యక్షులు గౌరి శంకర్, ధర్మరాజు, బొట్ల రమేష్, సుష్మిత, రెడ్డి రజిత, జాన్సి, స్వప్న, దివ్య, జ్యోతి, మేకల మానస, తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ గా బక్కూరి రమేష్

**మెట్ పల్లి ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ గా పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది బక్కూరి రమేష్ నియామకం అయ్యారు. దీనిపై సంబంధించిన నియామక పత్రాన్ని లీగల్ అఫైర్స్ సెక్రటరీ నుండి సీడియంఏ కార్యాలయం ద్వారా ఆయన బుధవారం అందుకున్నారు. ఈ పదవిలో ఆయన మూడేళ్ళ వరకు ఉండనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి మున్సిపాలిటీకి చెందిన వివిధ న్యాయ వివాదాలతో పాటు సివిల్ దావల్ని త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



కు, మున్సిపల్ చైర్మన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తో పాటు న్యాయవాదులు చెర్లపల్లి ఆనంద్ గౌడ్, రాజ్ మహ్మద్, మగ్గిడి వెంకట నర్సయ్య, ఒజ్జెల శ్రీనివాస్, వంగరి గంగరాజం, పసునూరి శ్రీనివాస్, తునికి వేణు గోపాల్, రాంపల్లి జగన్, ఆకుల ప్రవీణ్, కదారి యుగంధర్ తో పాటు పలువురు న్యాయవాదులు బక్కూరి రమేష్ ని కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబేద్కర్ జయంతి కవితా గానం

**జగిత్యాల ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** జిల్లా గ్రంధాలయం చైర్మన్ డాక్టర్ గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా గ్రంధాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా



స్థాయి భారత రాజ్యాంగం కవి సమ్మేళనం కార్యక్రమాన్ని జిల్లా గ్రంధాలయం చైర్మన్ డాక్టర్ గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దాదాపు 50 కవులు, కవయిత్రలు కవితా గానం వినిపించ్చారు. అనంతరం సాహితీవేత్తలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అదినేత గుండేటి రాజు, అయిత అనిత, మద్దెల సరోజన, మీనాక్షి మేడం, శకుంతల, బూర్ల చంద్ర శేఖర్,నమిలికొండ సాకేత, ములస్థం లావణ్య, లక్కరాజు శ్రీలక్ష్మి, కల్లపెల్లి సరళ, మద్దెల ప్రభాకర్, రుద్ర మాణిక్యాం, డాక్టర్ శ్యామ్ సుందర్, తుమ్మనపెల్లి రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15న జనహిత సేవా ట్రస్ట్ బెనిఫిషరీస్ మీట్

**సికింద్రాబాద్ ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** ఈనెల 15 శనివారం తార్నాక లోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో జనహిత సేవా ట్రస్ట్ యాన్వేల్ బెనిఫిషరీస్ మీట్




ను ఏర్పాటు చేయనున్నట్లు జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం 1:00 గంట వరకు ఈ మీట్ నిర్వహించనున్నారు. గత కొన్నేండ్లుగా జనహిత సేవా ట్రస్ట్ సంస్థ అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటుండగా, కోవిడ్ పాండమిక్ లో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి, అందరి చేత శెహబాష్ అనిపించుకున్నారు.

# ధర్మపురి మున్సిపల్ సమావేశం


**ధర్మపురి ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సంగి సత్తమ్మ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో



కుక్కల బెడద నివారణకు పట్టణంలో వివిధ జంక్షన్ మరియు పాఠశాలల యందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం మటన్ అండ్ చికెన్ సెంటర్ లకు వ్యర్థ పదార్థాలను బయటపడి వేయకుండా రోజు వచ్చే మున్సిపల్ వాహనాల కు ఇవ్వగలరని నోటీసు జారిచేయడమైనది. మరియు వివిధ జంక్షన్ల యందు కుక్కల దాహం తీర్చడం కోసం నీటి తొట్టిలు ఏర్పాటు చేయడం జరిగినది మరియు ధర్మపురి పట్టణంనకు నూతనముగా అర్బన్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు రూ. 1.25 కోట్లు మంజూరు అయినందున సబ్ స్టేషన్ నిర్మాణం నాకు సర్వే నం.53 లో 10 గుంటల స్థలం కేటాయించడం జరిగినది.

# సిర్సపల్లిలో పెట్రోల్ పంపు ప్రారంభోత్సవం

**హుజూరాబాద్ ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., హుజూరాబాద్ ఆధ్వర్యంలో సిర్సపల్లి గ్రామం నందు నూతన పెట్రోల్ పంపును సంఘ అధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ



కార్యక్రమం నందు సంఘ ఉపాధ్యక్షులు ముద్రబోయిన శంకర్, గ్రామ సర్పంచ్ సునిత, ఎంపిటిసి రాధమ్మ లతో పాటు గా పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ ఎడవెల్లి పద్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్సాని రామరావు, విజయ్ కుమార్, వంగల వెంకట్ రెడ్డి, ఎడవెల్లి సంపత్ రెడ్డి, అనుమండ్ల సమ్మిరెడ్డి, మల్లారావు, కెడిడిసి బ్యాంక్ మేనేజర్ శ్యాంసుందర్ రెడ్డి, డిఈ రాజయ్య పాల్గొన్నారు.

# పంచాయితి కార్యదర్శులకు జెడ్పీ చైర్ పర్సన్ అభినందనలు

**జగిత్యాల ఏప్రిల్ 12 (ప్రజా మంటలు):** జగిత్యాల నియోజకవర్గ పంచాయితి కార్యదర్శులు విధుల్లో చేరి 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెడ్పీ



క్యాంప్ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ను మర్యాద పూర్వకంగా కలవగా,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీ ఛైర్ పర్సన్.

# కంటి వెలుగు సిబ్బందికి ఆత్మీయ సన్మానం

**రాయికల్ ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** మండలంలోని కుమ్మరిపల్లి గ్రామంలో బుధవారం కంటి వెలుగు ఉచిత వైద్య శిబిర ముగింపు కార్యక్రమం సందర్భంగా వైద్య సిబ్బందికి సర్పంచ్ చింతల పెల్లి స్వప్న వెంకట్ రెడ్డి ఎంపీటీసీ నాగరాజు గ్రామపంచాయతీ పాలకవర్గం అందరూ కలిసి శాలువాతో సత్కరించారు. డాక్టర్



నరేంద్ర మాట్లాడుతూ..... గత ఎనిమిది రోజుల నుండి గ్రామంలో కంటి వెలుగు క్యాంప్ నిర్వహించామని గ్రామంలో ఉన్న టార్గెట్ జనాభా 2106, అందులో జనాభాకు 1404 కంటి పరీక్షలు జరిపి అందులో 218 మందికి రీడింగ్ గ్లాసులు, 308 గ్లాసులు ఆర్డర్ పెట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నరేంద్ర హెచ్ ఈ ఓ శ్రీనివాస్ ఉప సర్పంచ్ బొంగు రాజు, కార్యదర్శి గీత రాణి, కారోబార్ దొంతి రాజేందర్, అప్తోమెట్రిస్ట్ జే. సునీత, డిఈఓ ఉమ, ఏఎన్ఎం హేమలత, ప్రశాంత కుమారి, జే. లత, ఆశా కార్యకర్తలు రజిత సుష్మ, తులసి, గంగనర్సు, మమతలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ


**గొల్లపల్లి ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగ నిర్మాత విశ్వ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకల పోస్టర్లను గొల్లపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ దూలం మధు గౌడ్ బుధవారం



ఆవిష్కరించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అంబేద్కర్ జయంతి వేడుకల పోస్టర్లను జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్ చేనల్ల సుమన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్న అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే జయంతి వేడుకలకు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సుమన్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొల్లి రాజన్న, కార్యదర్శి బొమ్మన కుమార్, అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ గొల్లపల్లి మండల శాఖ అధ్యక్షుడు మేదరి రమేష్, ఉపాధ్యక్షులు చౌటుపల్లి తిరుపతి, నాయకులు బొల్లం రమేష్, గొర్రె జాకబ్, దేగల చందు, జనప శ్రీనివాస్, నల్ల వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

# డా. బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** మండలంలో తిమ్మాపూర్ తాండ గ్రామంలో డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. పాల్గొన్న డా. కల్వకుంట్ల సంజయ్. ఈ సందర్బంగా



కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. దేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. సమాజంలో బహుజనులు గౌరవప్రదంగా జీవించేందుకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు.ఆయన స్ఫూర్తితో బహుజనులంతా ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేయటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

# సైనోర 2కే 23 వేడుకలు

**జగిత్యాల ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** జీవితం చాలా చిన్నదని ప్రతి అడుగు జాగ్రత్తగా వేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ప్రతి విద్యార్థి నిరంతర కృషి చేయాలని ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు అన్నారు. బుధవారం సూర్య గ్లోబల్ స్కూల్లో సైనోర 2కే 23 వేడుకలను నిర్వహించగా విద్యార్థులందరు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలతో పాఠశాల వాతావరణం కోలాహలంగా మారగా పదోతరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు మాట్లాడుతూ.... విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యాభ్యాసాన్ని కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులు బోధించిన పాటాలను శ్రద్ధగా విని ఉత్తమ ర్యాంకులను సాధించి చదువు చెప్పిన గురువులకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని కోరారు. జీవితం చాలా చిన్నదని ప్రతి అడుగు జాగ్రత్తగా వేస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులు, గురువులు విద్యార్థుల నుంచి మంచి భవిష్యత్తును ఆశిస్తారని వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఉన్నత లక్ష్యాలను చేరుకొని మరికొందరి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని శ్రీధర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్య స్కూల్ డైరెక్టర్లు హరిచరన్ రావు, మౌనికా రావు, రజితా రావు, సుమన్ రావు, జగన్ రావు తోపాటు విద్యార్థిని విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.




# మద్యం మత్తులో భార్యను పొడిచిన భర్త

- ఉరివేసుకొని బలవన్మరణం పొందిన భర్త

**గొల్లపల్లి ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** గొల్లపల్లి నల్లగుట్ట ప్రాంతంలో మద్యం మత్తులో భార్యను కత్తితో పొడిచిన భర్త అనంతరం భయంతో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన సంఘటన గొల్లపల్లి మండలంలో బుధవారం తీరని విషాదాన్ని నింపింది ఎస్సై దత్తాత్రేయ తెలిపిన కథనం మేరకు నల్లగుట్ట ప్రాంతంలో నిరుపేద కుటుంబానికి చెందిన అనంతుల రాకేష్ అనే యువకుడు కూలి నాలి చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొంతకాలం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి ఇటీవల స్వగ్రామానికి తిరిగి వచ్చి కూలినాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే నిరుపేద కుటుంబం దానికి తోడు ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా వెంబడిస్తూ



ఉండడంతో మద్యానికి బానిస అయ్యాడు దీంతో భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతుండేవి వీరికి ఇద్దరు చిన్నారులు పెద్ద కూతురు పవిత్ర చిన్న కూతురు పావని ఉన్నారు ఈ క్రమంలో మంగళవారం రాత్రి భార్యాభర్తలకు మధ్య జరిగిన గొడవ చిలికి చిలికి గాలివానలా మారి మద్యం మత్తులో భార్య మమతను కత్తితో పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు వైద్య చికిత్స నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేస్తున్నారు. అనంతరం రాకేష్ సం నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## యాసంగి 2021-22 కేటాయించిన

# లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి


**జనగామ ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశం మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారుల సమావేశం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి జనగామ కలక్టర్ సి.హెచ్. శివలింగయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత యాసంగి 2021-22, సంవత్సరంలో (1,56,179.520), ఒక లక్ష 56వేల 179.520, మెట్రిక్ టన్నుల ధాన్యం కాగా మిల్లర్లు (95,221.805) మెట్రిక్ టన్నుల బియ్యం 90 శాతం, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సివిల్ సప్లై కార్పొరేషన్ లకు అప్పగించడం జరిగిందని చెప్పారు, మిగితా (10,663.49,) మెట్రిక్ టన్నులు సుమారు 10 శాతం బియ్యాన్ని ఈ మాసం లోపు అప్పగించాలని, లేనిపక్షంలో వచ్చే యాసంగి కి ధాన్యం ఇవ్వబడదని మిల్లర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిఎస్ఓ ఏం. రోజా రాణి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డిటి లు ఈ. శ్రీనివాస్, దేవా, మిల్లర్లు ముత్తయ్య, బాల్దే వెంకన్న, సతీష్ తదితరులు ఉన్నారు.



# సైకో పోవాలి సైకిల్ రావాలి

- జగన్ మీ బిడ్డ కాదు... జనానికి క్యాన్సర్ గడ్డ
- బాబు సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి నేతలు

**విజయవాడ,ఏప్రిల్12(ప్రజామంటలు):** సైకో పోవాలి సైకిల్ రావాలి అని అందరూ కోరుకుంటున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. సైకో అయిన పోవాలి లేకపోతే మనం అయినా రాష్ట్రం వదిలి పోవాలి.... ఏదో ఒకటి జరగాలని అన్నారు. మీ ఇంటి తలుపుకు అనైతికంగా వైసీపీ వాళ్ళు స్టికర్లు ఎలా వేస్తారని ప్రశ్నించారు. జగన్ మీ బిడ్డ కాదు... జగన్ క్యాన్సర్ గడ్డ అని టీడీపీ అధినేత ఘాటు వ్యాఖ్యలు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పెద్ద సంఖ్యలో వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. రాణిగారితోటలో వైసీపీ స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ, ఇతర ముఖ్య నేతలకు చంద్రబాబు పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత మాట్లాడుతూ... ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె నిరంతరం ప్రజలలో ఉంటారని.. ఎవ్వరు పిలిచినా పలుకుతారన్నారు. ఇక్కడ ఉన్న పిల్లలు ఎంత దూరం అయినా పసుపు జండాతో పరుగు పెడుతున్నారని... పిల్లలు జెండా పట్టారంటే టీడీపీకి తిరుగులేదని అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఆదాయం తగ్గి... ఖర్చులు పెరిగాయని విమర్శించారు. జగన్ మా భవిష్యత్తు కాదు, జగనే మా నమ్మకం కాదని... జగన్ రాష్ట్రానికి పట్టిన దరిద్రమని విరుచుకుపడ్డారు. బయట రాష్ట్రాల నాయకులు మనల్ని చూసి జాలి పడుతున్నారని తెలిపారు. నిన్ను నాశనం చేసే పార్టీని నువ్వు మోస్తావా... సమాజాన్ని నాశనం చేసే పార్టీని మోస్తావా. ఈ నియోజకవర్గంలో కొత్తగా చిన్న సైకో తయారయ్యాడు. ఇలాంటి రౌడీయిజాన్ని అణచివేస్తాం అని స్పష్టం చేశారు. టీడీపీ హయాంలో ఈ పోలీసులే బాగా పనిచేశారని తెలిపారు. సైకోపోతే వాళ్లే బాగా పనిచేస్తారన్నారు. ఎమ్మెల్యేలు పనిచేయక పోతే నిలదీసే హక్కు ఉంది... మహా అయితే నా మీద కేసులు పెడతాడు. పెట్టుకుంటూనే ఉండు.. పీక్కుంటూనే ఉండు..



ఏం చేస్తావో చూస్తాం అని వ్యాఖ్యలు చేశారు. రాజధాని పోయింది, ఉద్యోగాలు పోయాయి కానీ ప్రజల్లో మాత్రం చైతన్యం రాలేదన్నారు. అయితే ఇప్పుడు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో 3 స్థానాలు గెలిచామని... తాను అనుకున్న చైతన్యం ఇప్పుడు వచ్చిందని అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు మన:సాక్షితో ఓటు వేయాలని కోరామని తెలిపారు. 23 ఓట్లు.. 23వ తేదీన.. 23 సంవత్సరం గెలిపించారని.. ఇది కాదా దేవుడి స్క్రిప్ట్ అంటే.. అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

# జగన్ పాలనతో సర్పంచుల్లోనూ నైరాశ్యం

**అమరావతి,ఏప్రిల్12(ప్రజామంటలు):** జగన్ పాలన అంతం కావాలని వైసీపీ సర్పంచ్‌లే అంటున్నారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్ ప్రభుత్వంపై వైసీపీ ఎమ్మెల్యేల తిరుగుబాటు మొదలైందని తెలిపారు. సర్పంచ్‌ల విధులు, నిధులు లాక్కొని ఉత్సవ విగ్రహాలుగా మార్చారని మండిపడ్డారు. టీడీపీ సర్పంచ్‌లతో పార్టీ అధినేత చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌లు హక్కుల కోసం పోరాడాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. వైసీపీ నేతల అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలను అడ్డుకోవాలన్నారు. వైసీపీ సర్పంచ్‌లను కలుపుకొని చలో అమరావతి, చలో ఢిల్లీ, చలో కలెక్టరేట్ ముట్టడి వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదని, వారు ప్రజాసేవ చేస్తే స్వాగతిస్తామని ప్రకటించారు. ప్రజాధనం జీతంగా తీసుకుంటూ వైసీపీకి సేవ చేయడమేంటని ప్రశ్నించారు. ప్రైవేట్ ఆస్తులు, ప్రజల ఇళ్లకు స్టిక్కర్లు అంటించడం నేరమని, వాలంటీర్లు ఆ పని చేయడం పెద్ద నేరమని చంద్రబాబు తెలిపారు. వైసీపీలో వ్యతిరేక గాలి వీస్తోంది.. లోలోన అటు కార్యకర్తలు ఇటు వలంటీర్లు నలిగిపో తున్నారు.. వలంటీర్ వ్యవస్థ కారణంగా అధికార పార్టీ నాయ కులు అసహనంతో ఉంటే.. రాజకీయ వేధింపులు..అవార్డుల ఎంపికలో అన్యాయం.. జీతాలు పెంచకపోవడం తదితర కారణాలతో వలంటీర్లు అసం తృప్తిగా ఉన్నారు..ఇదిలా ఉండగా జగనన్నా నువ్వే మా నమ్మకం పేరిట కార్యకర్తలను మళ్లీ గృహ సారథులుగా నియమించారు.

# మృతి చెందిన క్రీడాకారుడి కుటుంబానికి పరామర్శ

## అధైర్యపడొద్దు, అండగా ఉంటానన్న మంజులరెడ్డి

**చిగురుమామిడి ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** అధైర్యపడొద్దు అన్ని రకాలుగా అండగా ఉంటానని ఇటీవల మృతి చెందిన క్రీడాకారుడి కుటుంబానికి సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి ధైర్యం







చెప్పారు. గత ఐదు రోజుల క్రితం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మంజులక్క యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్ లో క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన సుందరగిరి గ్రామానికి చెందిన క్రీడాకారుడు శనిగరం ఆంజనేయులు కుటుంబాన్ని మంజులరెడ్డి పరామర్శించారు. ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. శనిగరం ఆంజనేయులు అకాల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కుటుంబంలో కుమారుడు లేని లోటు తీరుస్తానని, కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దన్నారు. వీరి వెంట గ్రామస్తులు, క్రీడాకారులు, మంజులక్క యువసేన సభ్యులు తదితరులున్నారు.

# క్షయ రహిత బస్తీలకై మహిళా సంఘాలు సహకరించాలి

## బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ

**సికింద్రాబాద్ ఏప్రిల్ 12 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ నియోజకవర్గం లోని బౌద్ధనగర్ డివిజన్ ను క్షయ ( టీబీ) రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుటకు బస్తీల్లోని మహిళా సంఘాలు ముందుకు రావాలని కార్పొరేటర్ కంది శైలజ పిలుపు నిచ్చారు. టీబీ వ్యాధి నివారణకు మన అందరి కోసం పనిచేస్తున్న బీటీబీ ప్రాజెక్ట్ కమ్యూనిటీ కో ఆర్డినేటర్ తులసీ తో పాటు ఎన్.టీ.ఈ.పీ స్టాఫ్ కు మహిళా సంఘాల ప్రతినిధులు సహకరించాలని కోరారు. బీటీబీ ప్రాజెక్ట్, ఎన్.టీ.ఈ.పీ స్టాఫ్ బస్తీలకు వచ్చినప్పుడు టీబీ బాధితుల సర్వే, అవగాహన కార్యక్రమాలకు వారికి తోడుగా ఉండి, సహకరించాలని కోరారు.





మెట్ పల్లి పట్టణకేంద్రంలో పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ

# కర్నాటకలో కాంగ్రెస్‌కు షాక్

**బెంగళూరు,ఏప్రిల్12(ప్రజామంటలు):** కర్ణాటక ఎన్నికల వేళ కాంగ్రెస్ కు షాకిస్తూ మాజీ స్పీకర్ కాగోడు తిమ్మప్ప కుమార్తె రాజనందిని బుధవారం బీజేపీలో చేరారు. కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప సమక్షంలో ఆమె పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ టికెట్ రాకపోవడంతో రాజనందిని బీజేపీలోకి వెళ్లారు. మరోవైపు రాజనందిని బీజేపీలో చేరడంపై ఆమె తండ్రి తిమ్మప్ప స్పందించారు. తిమ్మప్ప మాత్రం తన కూతురు నిర్ణయాన్ని అంగీకరించలేదని, ఆమె ఇలా చేస్తుందని తాను ఎప్పుడూ ఊహించ లేదని, దీని వెనుక బీజేపీ నేత హర్తాళు హాలప్ప వ్యూహం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికే 189 మంది అభ్యర్థులతో అధికార బీజేపీ ఫస్ట్ లిస్టును ప్రకటించింది. ఇందులో కొత్తగా 52 మందికి టికెట్ ఇచ్చింది. ఎనిమిది మంది మహిళా అభ్యర్థులను బరిలోకి దింపుతోంది. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై షిగ్గావ్ స్థానం నుండి పోటీ చేస్తుండగా, మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప కుమారుడు బివై విజయేంద్ర తన తండ్రి షికారిపుర నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీటీ రవి చిక్కమగళూరు నుంచి, రాష్ట్ర మంత్రి ఆర్ అశోక కనకపురలో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్‌పై పోటీ చేయనున్నారు. వరుణ నియోజకవర్గంలో మాజీ సీఎం సిద్ధరామయ్యపై కర్ణాటక గృహ నిర్మాణ శాఖ మంత్రి వీ సోమన్న పోటీ చేయనున్నారు. ఇవాళ బీజేపీ రెండో లిస్టును ప్రకటించనుంది. కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ స్థానాలు ఉండగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి113 సీట్లు కావాలి. మార్చి10న కర్ణాటక ఎన్నికలు జరగనున్నాయి.

# అసలు..విషయం చెప్పిన రవిబాబు

**పరిపూర్ణ నటి...మన పూర్ణ**

అల్లరి రవి బాబు చాలా రోజుల గ్యాప్ తరువాత 'అసలు'అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఇది ఈటీవీ విన్ అనే ఓ.టి.టిలో ఏప్రిల్ 13న గురువారం విడుదల అవుతోంది. ఈ సినిమాలో అల్లరి రవిబాబు తో పాటు పూర్ణ కూడా ఒక ముఖ్య పాత్రలో కనిపిస్తుంది. ఈ సినిమాకి రవిబాబు రచన, నిర్మాత గా వ్యవహరించారు. ఈ సినిమాని ఉదయ్ అండ్ సురేష్ఇద్దరు దర్శకత్వం వహించారు. ఇదొక సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా.'ఇందులో నేను టాస్క్ ఫోర్స్ హెడ్ గా చేస్తున్న. మర్డర్ జరిగినప్పుడు నేను సైకాలాజికల్ గా కూడా ఆలోచిస్తుంటా. మామూలుగా మర్డర్ మిస్టరీ లో ఒక హత్య జరిగితే హంతకుణ్ణి పట్టుకుంటారు, కానీ ఈ సినిమాలో మర్డర్ ఎవరు చేశారు అనే ఒక్క పాయింట్ కాకుండా, ఎందుకు చేసారు, ఎలా చేశారు అనే చాలా కోణాలు కూడా వున్నాయి. ఇదొక ఆసక్తికరంగా వుండే సస్పెన్స్ త్రిల్లర్,' అని చెప్పాడు రవిబాబు.ఇందులో పూర్ణ ప్రొఫెసర్ పాత్రలో కనపడుతుంది. ఆమె రవిబాబు కి మర్డర్ మిస్టరీ ఛేధించటంలో సహాయం చేస్తూ ఉంటుంది. ఆమెకి ఫోరెన్సిక్ లో అనుభవం ఉంటుంది, అందువల్ల ఆమె సహాయం చేస్తుంది. అయితే పూర్ణ ఎక్కువ రవిబాబు సినిమాల్లో కనపడుతూ ఉంటుంది. అందువలన ఎందుకు ఆమె ఇతని సినిమాల్లోనే ఎక్కువ యాక్ట్ చేస్తుంది అనే ఆసక్తికర ప్రశ్న కూడా వస్తూ ఉంటుంది. అదే విషయం రవి బాబుని అడిగితే, అతను నవ్వేసి మంచి నటి ఆమె అని చెప్పాడు. 'పూర్ణ టెర్రిఫిక్ యాక్ట్రెస్. మనం కథ చెప్పినప్పుడు ఆమె కథ వింటునప్పుడే ఆ పాత్రలో లీనం అయిపోతుంది. ఆమె మంచి పెర్ఫార్మర్, ఎటువంటి రోల్ ని అయినా ఆకళింపు చేసుకొని స్క్రీన్ మీద నటించి చూపెడుతుంది. ఆమెలా నటించే వాళ్ళు ఇప్పుడు చాలా తక్కువ వున్నారు. ఇవన్నీ కాకుండా ఎటువంటి భేషజాలకు పోదు, దర్శకుడు ఏమి చెప్తే అది చేసి చూపిస్తుంది. అందువల్లనే ఆమె నా సినిమాల్లో ఎక్కువ కనపడుతుంది, అంతే కానీ మరెటువంటి దేమీ లేదు,' అని చెప్పాడు రవిబాబు. ఈ సినిమా తరువాత సోనీ ఛానల్ వాళ్ళకి కూడా ఒక సినిమా చేస్తున్నాను అని చెప్పాడు రవిబాబు. ఆ కథ వాషింగ్ మెషిన్ చుట్టూ తిరుగుతుంది. అందుకని దానికి 'వాషింగ్ మెషిన్' అని టైటిల్ పెట్టాడు. దాంట్లో వి.కె. నరేష్, కమెడియన్ సత్య , వాషింగ్ మెషిన్ కూడా ఒక పాత్ర పోషిస్తుంది అని చెప్పాడు రవిబాబు. ఈ సినిమా థియేటర్స్ లో కూడా విడుదల అవుతుంది అని చెప్పాడు రవిబాబు.





# ప్లాటినం లెగ్ గారూ..బాగుంది

**సంయుక్తా మీనన్ ప్రశ్నకు బ్రహ్మాజీ కామెంట్**

సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ హీరోగా నటిస్తోన్న పాన్ ఇండియాథ్రిల్లర్ 'విరూపాక్ష' సంయుక్తా మీనన్ కథానాయిక. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21న ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ విడుదల కాబోతోంది. మంగళవారం ఈ చిత్ర ట్రైలర్‌ను స్టార్ ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, దిల్ రాజుచేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. తాజాగా ఈ ట్రైలర్ ఎలా ఉందంటూ హీరోయిన్ సంయుక్తా మీనన్ ట్విట్టర్ వేదికగా నెటిజన్లను కోరింది. దీనికి నెటిజన్లు.. 'ట్రైలర్ చాలా బాగుంది.. ట్రైలర్ కంటే కూడా మీరు అందులో చాలా బాగున్నారు. ప్రత్యేకంగా ఓ షాట్ అయితే అదిరిపోయింది. ఆల్ ద బెస్ట్' అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఈ కామెంట్స్ సెక్షన్స్‌లోకి సడెన్‌గా ఒక నటుడు కూడా చేరారు. ఏ పాత్రనైనా అవలీలగా పోషించగల టాలీవుడ్ నటులలో బ్రహ్మాజీ ఒకరు. నటన మాత్రమే కాదు.. సోషల్ మీడియాలో కూడా ఆయన చాలా యాక్టివ్‌గా ఉంటుంటారు. మరీ ముఖ్యంగా తన తోటి నటీనటులు ఎవరు ట్వీట్స్ చేసినా.. ఆయన రిప్లయ్ ఇస్తూ.. పంచులతో కాసేపు కామెడీ చేస్తుంటారు. అలా ఇప్పుడు సంయుక్తా మీనన్ చేసిన ట్వీట్‌కు బ్రహ్మాజీ ఓ రిప్లయ్ ఇచ్చారు. దానికి ఆమె షాకయ్యింది. ఇంతకీ బ్రహ్మాజీ ఏమని రిప్లయ్ ఇచ్చారంటే.. 'చాలా బాగుంది ప్లాటినమ్ లెగ్ గారు'అంటూ సరదాగా బ్రహ్మాజీ ఇచ్చిన రిప్లయ్‌కి వెంటనే సంయుక్తా కూడా స్పందించింది. 'అర్రె.. ఏంటి బ్రహ్మీగారు' అంటూ.. అంతే సరదాగా ఆమె కూడా రియాక్ట్ అయ్యింది. దీంతో నెటిజన్లు అంతా ఫీల్ అవుతున్నారు. మీరు బ్రహ్మాజీకి మాత్రమే రిప్లయ్ ఇస్తారా? మాకు ఇవ్వరా? అంటూ సంయుక్తా మీనన్‌ని ప్రశ్నిస్తున్నారు. అయితే బ్రహ్మాజీ ఇచ్చిన రిప్లయ్‌లో మ్యాటర్ చాలానే ఉంది. ఆయన ఎందుకు ప్లాటినమ్ అన్నారంటే.. ఈ మధ్య సంయుక్తా మీనన్ చేస్తున్న చిత్రాలన్నీ మంచి విజయాలు సాధిస్తున్నాయి. 'భీమ్లా నాయక్', 'బింబిసార', 'సార్' వంటి చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. అలాగే 'విరూపాక్ష' సినిమాపై కూడా ఇప్పటికే పాజిటివ్ బజ్ ఏర్పడింది. మరో హిట్ ఆమె ఖాతాలో పడుతుందనేలా బ్రహ్మాజీ రిప్లయ్‌కి నెటిజన్లు అర్థాలు చెబుతున్నారు.





# గేమ్ ఛేంజర్ పాటల కోసం భారీగా ఖర్చు

**రిచ్‌నెస్ కోసం శకర్ ప్రయత్నం**

శంకర్ సినిమాలంటే ముఖ్యంగా గుర్తుకొచ్చేది గ్రాండ్‌నెస్. ఈయన సినిమాల్లో ప్రతీ సీన్, ప్రతీ ఫ్రేమ్ రిచ్‌గానే కనిపిస్తుంది. బడ్జెట్ ఎంతైనా సరే శంకర్ అనుకున్న అవుట్‌పుట్ వచ్చేంతవరకు అస్సలు కాంప్రమైజ్ కాడు. ముఖ్యంగా పాటల చిత్రీకరణ విషయంలో శంకర్ అస్సలు తగ్గడు. అందుకే ఆయన సినిమాల్లోని పాటలు స్క్రీన్‌పై అంత అద్భుతంగా కనిపిస్తాయి. కేవలం ఈయన సినిమాల్లోని పాటలు చూడటానికే రిపీటెడ్‌గా థియేటర్‌లకు వెళ్ళిన ప్రేక్షకులున్నారు. నిర్మాత పెట్టిన ప్రతి రూపాయి స్క్రీన్‌పైన కనిపిస్తుంది. గేమ్ చేంజర్ సినిమాలో మొత్తం 5 పాటలుండనున్నాయట. కాగా ప్రతీ పాట కోసం దాదాపు రూ.10 కోట్లు ఖర్చయ్యాయట. ఈ లెక్కన చూసుకుంటే కేవలం పాటల కోసమే దిల్‌రాజు రూ.50 కోట్లు వెచ్చించాడట. అయితే దిల్‌రాజు ఖర్చు చేసిన ప్రతీ రూపాయి వర్తే అవుతుందని పలువురు నెటీజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పొలిటికల్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రామ్ చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. ఇప్పటికే లీకైన్ పోస్టర్‌లు ప్రేక్షకులలో విపరీతమైన క్యూరియాసిటీ నెలకొల్పాయి. ఇక ఇటీవలే మేకర్స్ రిలీజ్ చేసిన చరణ్ యంగేజ్ లుక్‌కు విశేష స్పందన వచ్చింది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకులు ముందుకు రానుంది. చరణ్‌కు జోడీగా కియారా అద్వాణి, అంజలిలు నటిస్తున్నారు. తమిళ దర్శకుడు కార్తిక్ సుబ్బరాజు ఈ సినిమాకు కథను అందించాడు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వరా క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.



## శాకుంతలం

# అన్ని భాషల్లో డబ్బింగ్ చెప్పా

**పలు విషయాలను నెటిజన్లతో పంచుకున్న సమంత**

అందం, అభినయం, తన నటనతో టాలీవుడ్‌లో అగ్రకథానాయికగా గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత . ప్రస్తుతం సామ్ టైటిల్ రోల్‌ని పోషిస్తున్న చిత్రం 'శాకుంతలం' గుణశేఖర్ దర్శకుడు. మహాకవి కాళిదాసు రచించిన 'అభిజ్ఞాన శాకుంతలం' నాటకం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఏప్రిల్ 14న పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రస్తుతం సామ్ చిత్ర ప్రమోషన్స్‌లో బిజీగా గడుపుతోంది. ఈ నేపథ్యంలోనే 'శాంకుతలం' సినిమా గురించి 5 క్రేజీ విషయాలను ఇన్‌స్టావేదికగా వీడియో రూపంలో అభిమానులతో పంచుకుంది.ఇక శాకుంతలంలో తన పాత్రకు సమంత మూడు భాషల్లో డబ్బింగ్ చెప్పుకుందంట. తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో తానే స్వయంగా డబ్బింగ్ చెప్పుకున్నట్లు తెలిపింది. ఇతర నటీనటులు పలు భాషల్లో ఎలా డబ్బింగ్ చెప్తారో తనకు తెలియదని చెప్పింది. ఇది చాలా కష్టంగా అనిపించిదని.. నిద్రలో కూడా డైలాగ్స్ కలలోకి వచ్చేవని తెలిపింది. అంతేకాకుండా సినిమా షూటింగ్ సమయంలో సమంతను ఓ కుందేలు కరిచిందట. సెట్‌లో చాలా కుందేళ్లు ఉండేవని వాటిల్లో ఒకటి తనని కరిచిందని సమంత చెప్పింది. దీంతో ఆ కుందేలు తనకు అసలు నచ్చలేదని.. అది క్యూట్‌గానే లేదని సామ్ పేర్కొంది. ఈ సినిమా కోసం నీతా లుల్లా (కాస్ట్యూమ్ డిజైనర్) చాలా అందమైన దుస్తులు తయారు చేసిందని సమంత తెలిపింది. ఓ పాటలో సామ్ ధరించిన లెహెంగా బరువు 30 కేజీలు ఉందని చెప్పింది. దాంతో చాలా ఇబ్బందిపడిందట. చుట్టూ తిరిగినప్పుడు ఆ లెహెంగా బరువుకు సామ్ ఫ్రేమ్ నుంచి పక్కకు వెళ్లడంతో.. కెమెరా మ్యాన్ గట్టిగా అరిచేవాడంట. నేను వెళ్లడం లేదు.. లెహెంగానే నన్ను లాక్కెళ్తోంది అని చెప్పడంతో సెట్‌లో అంతా నవ్వుకునేవారని సామ్ చెప్పుకొచ్చింది. దీంతో ఆ సీన్‌లో కనీసం 10 నుంచి 15 టేక్‌లు చేయాల్సి వచ్చిందని సామ్ వివరించింది. ఇక ఈ సినిమాలో తన జుట్టుకు సంబంధించి ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టింది సామ్. 'శాకుంతలం'లో కనిపించే జుట్టు తన ఒరిజినల్ జుట్టు కాదని.. శకుంతల పాత్ర కోసం విగ్ ధరించినట్టు సామ్ తెలిపింది. సమంత పంచుకున్న 5 క్రేజీ థింగ్స్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ విషయాలు తెలుసుకున్న అభిమానులు, నెటిజన్లు సామ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ సినిమాలో శకుంతల పాత్రను సమంత పోషించగా.. దుష్యంత మహారాజు పాత్రలో దేవ్ మోహన్ నటిస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.



## శరవేగంగా

# ఎన్టీఆర్-30 షూటింగ్

ఎన్టీఆర్ నటిస్తున్న ఎన్‌టిఆర్ 30 సినిమా షూట్ జరుగుతుండగానే.. ఆయన నటించనున్న మరో సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చేసింది. బాలీవుడ్ లో 'వార్ 2'గా తెరకెక్కనున్న సినిమాలో హృతిక్ రోషన్ , ఎన్టీఆర్ కలిసి నటించబోతున్నారంటూ అధికారికంగా ప్రకటన రావడంతో.. ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవు. 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత అప్‌డేట్ లేదు అనుకుని నిరాశలో ఉన్న ఫ్యాన్స్‌కి డబుల్ ట్రీట్ అనేలా అధికారికంగా ప్రకటనలు వచ్చేశాయి. ఇవి రెండూ కాకుండా.. ప్రశాంత్ నీల్‌తో కూడా ఎన్టీఆర్ ఓ చిత్రం కమిటై ఉన్నారు. ఆ సినిమా వివరాలు కూడా త్వరలోనే రానున్నాయి. ఇక కొరటాలతో చేస్తున్న సినిమాకు సంబంధించి తాజాగా మరో అప్‌డేట్ వచ్చేసింది.ఎన్‌టిఆర్ 30 సినిమాకు సంబంధించి కొరటాల అప్పుడే ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్‌ని పూర్తి చేశారు. ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 8 వరకు రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన సెట్‌లో.. భారీ ఫైట్ సీన్‌ను చిత్రీకరించారు. ఇక ఈ సినిమాకి సంబంధించిన రెండో షెడ్యూల్‌ని ఈ నెలాఖరులో స్టార్ట్ చేయనున్నారని తెలుస్తోంది. ఫస్ట్ షెడ్యూల్ పూర్తయిందనే విషయం తెలిసి.. కొరటాలపై ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'అయిన ఆలస్యం ఎలాగూ అయింది.. ఈసారి మిస్ కాకూడదు.. రికార్డులు షేకవ్వాలి.. ఏం చేస్తావో ఏమో ఇక నీ ఇష్టం' అనేలా ఎన్టీఆర్ ఫ్యాన్స్ రియాక్ట్ అవుతున్నారు. కాగా.. ఎన్టీఆర్ సరసన జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి సౌత్ సెన్సేషన్ అనిరుధ్ మ్యూజిక్ అందిస్తున్నారు. 2024లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# వెట్రిమారన్ ఆఫర్‌ను తిరస్కరించిన బన్నీ

ఇండియాలోని గొప్ప దర్శకులజాబితా తీస్తే అందులో వెట్రిమారన్ పేరు కచ్చితంగా ఉంటుంది. తీసింది అయిదు సినిమాలే అయినా.. ప్రతీ సినిమా ఒక అద్భుతమే. అవార్డుల సైతం ఆయన సినిమాలకు దాసోహం అవుతుంటాయి. భాషతో సంబంధంలేకుండా ప్రతీ ఒక్కరు వెట్రిమారన్ సినిమాలను ఆదరిస్తుంటారు. ఇటీవలే ఆయన దర్శకత్వం వహించిన విడుతలై పార్ట్-1 రిలీజై కోట్లు కొల్లగొడుతుంది. కమెడియన్‌ను హీరోగా పెట్టి భారీ బడ్జెట్‌తో సినిమా తెరకెక్కించాడు. ఆయనతో సినిమా చేయాలని ఎంతో మంది స్టార్‌లు ఆరాటపడుతుంటారు. అలాంటిది ఆయన సినిమాకు బన్నీ నో చెప్పాడట. ఇదే విషయాన్ని స్వయంగా వెట్రి తెలిపాడు. వెట్రి తెరకెక్కించిన విడుతలై తెలుగు వెర్షన్ మరో మూడు రోజుల్లో ప్రేక్షకులు ముందుకు రానుంది. దీనిని తెలుగులో అల్లు అరవింద్ విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో చిత్రబృందం హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ ప్రెస్‌మీట్‌లో వెట్రీ సినిమాకు సంబంధించిన పలు విషయాలను వెల్లడించాడు. ఈ నేపథ్యంలో అడాకులం సినిమా తర్వాత వడ చెన్నై స్క్రిప్ట్‌తో అల్లు అర్జున్‌ను కలిశానని, కానీ పలు కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదని తెలిపాడు. ఇక వడ చెన్నై సినిమా ధనుష్‌కు తిరుగులేని క్రేజ్ తెచ్చిపెట్టింది. అంతేకాకుండా తన మార్కెట్‌ను కూడా రెండింతలు చేసింది. ఇప్పుడంటే పుష్ప వల్ల బన్నీకి తిరుగులేని ఫాలోయింగ్ ఉంది కానీ, ఐదేళ్ల క్రితం టాలీవుడ్ తప్పితే మిగితా భాషల్లో బన్నీకి పెద్దగా క్రేజ్ లేదు. ఇక అప్పుడే వడ చెన్నై చేసుంటే తమిళంలో అల్లు అర్జున్‌కు యమ కజ్ వచ్చేది.





PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com